

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No. H. 505 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 144

విజయవాడ, బుధవారం 25-8-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు 8 పైసలు

కవిరాజ్ ఎన్ ఎన్ సేన్ వారి

* బసంత కుసుమాకరి రస *

మూత్ర వ్యాధులను సర్వరకాల సంబంధించిన వ్యాధులకు వాడవలయును

కవిరాజ్ ఎన్. ఎన్ సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19 లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా — 1

'కాశ్మీర్‌లో విద్రోహుల ప్రవేశ స్థావరాలవరకు సైన్యాన్ని తరలిస్తాం'

ప్రధాని స్పష్టీకరణ: పాక్ దాడుల వెనుక పెద్దవ్యాహంమన్నట్లువెల్లడి

కచ్ ఒప్పందానికి రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 24

"పాకిస్తాన్ అతిక్రమణదారులు ఏ ప్రాంతాలనుంచి అయితే యుద్ధ విరమణ శ్రేణిదాటి కాశ్మీర్‌లోనికి ప్రవేశించిందానికి ప్రయత్నించారో, ఆ ప్రదేశాలకు మరాయుధ దళాలు వెళ్ళి తీరవలసిందే"అని ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

"కాశ్మీర్‌లో పూర్వపరిస్థితిని మరింత పూర్తిగా పునరుద్ధరిస్తాము. అంతేకాదు, పాకిస్తాన్ ఎర్రుగడను పూర్తిగా బట్టబయలు చేయగలం" అని కూడా ఆయన అన్నారు.

"పాకిస్తాన్ కాశ్మీర్‌లో ఇటీవల జరిపిన చర్యలు ఆషామాషీ దాడికి సంబంధించినవి కావు. వాటివెనుక అంతర్గతమైన ఏదో 'పెద్ద ఎత్తుగడ' వుండివుండాలి. కాశ్మీర్ విషయమై పాకిస్తాన్ ఏదో పన్నుగడ పన్నుతుండి వుండాలి.

"కాశ్మీర్‌లోనికి చొచ్చుకొనివచ్చిన దుండగీళ్ళందరిని సమర్థవంతంగా ఎదుర్కొనడం తప్ప మనకు వేరేమార్గంలేదు (సభలో హర్షధ్వానాలు).

"పరిస్థితి అనుగుణంగా భారతదేశం వ్యవహరించకతప్పదు. పాకిస్తాన్ దొంగతనంగా జరుపుతున్న దురాక్రమణను ఎదుర్కొనడానికి "చాలాదూరం" వెళ్ళడానికి మనం సిద్ధపడవలసివుంది" అని శ్రీ శాస్త్రి చెప్పారు.

కచ్‌ఒప్పందాన్ని గురించి శ్రీ శాస్త్రి మాట్లాడుతూ, మొత్తంమీద దేశం అంతా దానిని ఆమోదించినందుకు తనకు ఎలాంటి సందేహం లేదన్నారు. ఇరువరలో తాను అవలంబించిన వైఖరికి, దేశరక్షణార్థాక ప్రతిపత్తికి, గమ్యగతుకు భంగం కలిగించే ఏ విషయానికి భారత్ అంగీకరించదని ఆయన స్పష్టం చేశారు.

అన్ని అగ్రరాజ్యాలు, ఇతరదేశాలు ఈ ఒప్పందంపట్ల హర్షాన్ని వెలిబుచ్చాయని, ఈ ఒప్పందంవల్ల భారత్ ప్రతిష్ఠ పెరిగిందని ఆయన చెప్పారు. ఇప్పుడు దానిని త్రోసి పుచ్చడంవల్ల ప్రపంచ ప్రజలలో మనపట్ల చెడ్డ అభిప్రాయం కలుగుతుందని ఆయన అన్నారు.

శ్రీ శాస్త్రి సమాధానం అనంతరం సభవారు 114—18 వోట్లతో కచ్ ఒప్పందాన్ని ఆమోదించారు.

కచ్‌ఒప్పందంపై ఇంతకుముందు సభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ, శ్రీ శాస్త్రి మొత్తం 50 నిముషాలసేపు ప్రసంగించారు.

యుద్ధవిరమణ శ్రేణిదాటిన పాకిస్తానీయులు ఎక్కడినుంచి వచ్చారో, అక్కడికి మన సాయుధ దళాలు వెళ్ళవలసి వుందని ఆయన చెప్పారు. అయితే పాకిస్తాన్ ఇక ముందు వ్యవహరించే పద్ధతిపై మనమర్యాదారపడివుందని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో పరిస్థితి సంక్లిష్టంగా వున్నదని, కాశ్మీర్‌లోనికి ప్రవేశించిన దుండగులలో పెక్కుమంది గృహదహనాలు, లూటీలు జరపడానికి, ప్రజలను వికాకుపరచడానికి ప్రయత్నిస్తున్నారని, మన సైనికులు, పోలీసులు వారిని సమర్థవంతంగా ఎదుర్కొంటు

(మిగతా 5 వ పేజీలో)

విముక్తిపట్ల విరక్తి

న్యూయార్క్, ఆగస్టు 24 : న్యూబెలెండ్‌నుంచి స్వాతంత్ర్యాన్ని పొందడానికి కుకీదీవులు అధికారయుతంగా తిరస్కరించడం జరిగింది. ఆ దీవుల ప్రధానమంత్రి అల్బర్ట్ హెన్రీ నిన్న ఇక్కడ బహ్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘం సమావేశంలో మాట్లాడుతూ, న్యూబెలెండ్‌తో, తాము కొనసాగింపులు చేసుకొన్నట్లయితే "కొబ్బరిచెట్లనుంచి కొబ్బరి నాయలు క్రిందపడిపోయినట్లే"నని తాము భావించగలమని చెప్పారు.

కుక్‌దీవులలో ఎన్నికలను పర్యవేక్షించిన సమితి ప్రతినిధి శ్రీ ఎమర్ లదీల్ (సూడాన్) ఒక నివేదికను సమర్పిస్తూ, సమితి జరిత్రలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ సంభవించలేదన్నారు. న్యూబెలెండ్‌తో కలసిమెలసి వుంటూ స్వేచ్ఛగావుండే అధికారాన్ని అధికసంఖ్యాకులు కోరుతున్నారు అట్లనే వెల్లడిచేశారు.

పాకిస్తాన్ గ్రామంపై భారతదళాల గుండ్లవర్షం

20 మంది మృతి; 15 మందికి గాయాలు

రావల్పిండి, ఆగస్టు 24 :

కాశ్మీర్‌లో వున్న భారత సైన్యాలు, నిన్న పశ్చిమ పాకిస్తాన్‌లోని గుజరాత్‌కు చెందిన అవాన్ గ్రామంపై గుండ్ల వర్షం కురిపించాయనీ, 20 మంది మరణించటం, 15 మంది గాయపడటం జరిగిందనీ, నేడిక్కడ ప్రకటించారు

అవాన్ గ్రామం పాకిస్తాన్ భూభాగంలో ఒక మైలు లోపలగా వున్నదని ఆ ప్రకటన తెలుపుతున్నది. ఈ ప్రకటనను గురించి తెలియజేసిన పాకిస్తాన్ అసోసియేటెడ్ వార్తా సంస్థ, భారత సైన్యాలు అరగంటసేపు గుండ్ల వర్షం కురిపించాయనీ, ఎనిమిది గుండ్లు గ్రామంలోని గృహాలపై పడ్డాయనీ పేర్కొన్నది.

చాంబ్ ప్రాంతంనుంచి కాల్పులు జరిపిన భారత దళాలు, భారీ శతఘ్నులను ఉపయోగించినవని కూడా ఆ ప్రకటన పేర్కొన్నది.

ఈ విషయం బహ్యరాజ్య సమితికి తెలియజేయటం జరిగిందనీ, ప్రత్యక్ష దర్యాప్తు జరిగిందనీ, సమితి పరిశీలకులకు ఈసంఘటన విషయమై తీవ్ర అధిక్షేపణ తెలియజేయబడిందనీ, పాకిస్తాన్ రేడియో ప్రకటించింది భారత ప్రభుత్వానికి కూడా తీవ్ర అధిక్షేపణ తెలియజేయనున్నట్లు ప్రకటన పేర్కొన్నది.

—:o:—

కాశ్మీర్‌లో పాక్ కాల్పుల కొనసాగింపు

అధికార ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : కాశ్మీర్‌లోని ఏ ప్రాంతంలోనూ, భారత భద్రతా దళాలకు పాక్ మూకలకు నేడు పెద్ద ఎత్తు సంఘర్షణలు జరిగినట్లు వార్తలు రాలేదని, అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

గత పదిహేను రోజులుగా జరుగుతున్నట్లుగానే పోరు విరమణ రేఖ వెంట కాల్పులు నిన్నకూడా కొనసాగినవని ఆయన చెప్పారు.

165 లక్షలు జరిమానా

కలకత్తా కంపెనీపై కస్టమ్స్‌అధికారి చర్య

కలకత్తా, ఆగస్టు 24 : కస్టమ్స్, విదేశీ మారక ద్రవ్యం నిబంధనలను ఉల్లంఘించిన నేరానికి, బర్డ్ కంపెనీ అనే వాణిజ్య సంస్థకు, దాని అనుబంధ కంపెనీలకు సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ ఇన్‌స్పెక్షన్ డైరెక్టర్ శ్రీ ఎన్. కె. భట్టాచార్య నేడు కోటి 65 లక్షల 35 వేల రూపాయలు జరిమానా విధించారు.

భారత దేశంలో కస్టమ్స్ అధికారులు ఇటువంటి నేరాలలో విధించిన పెద్ద జరిమానా ఇదేనని తెలుస్తున్నది. బర్డ్ అండ్ కంపెనీ దానికి అనుబంధంగా వున్న కంపెనీలు కస్టమ్స్ విదేశీ మారక ద్రవ్యం నిబంధనలు ఉల్లంఘించినట్లు న్యాయాధికారియిచ్చిన తీర్పునమరించి కస్టమ్స్ ఇన్‌స్పెక్షన్ డైరెక్టర్ ఇప్పుడు ఈ జరిమానా విధించారు.

కంపెనీ వెల్లింపుల శక్తిని అనుసరించి జరిమానా పరిమితం చేయవలసి వుండగా దానిని తగ్గించే పరిస్థితులు ఏమీలేవని అధికారి జరిమానా విధిస్తూ అభిప్రాయం వ్యక్త పరిచారు. చట్టం ప్రకారం నేరంలో వున్న వస్తువుల విలువకు మూడు రెట్లువరకు తాను జరిమానా విధించవచ్చని ఆయన తెల్పారు.

ఆహార సమస్య

దిగుమతులు మానుకోటమే నాలుగవ ప్రణాళిక లక్ష్యం

లోక్‌సభలో విమర్శలకు ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, ఆగస్టు 24 :

దిగుమతులపై ఆధారపడవలసిన పరిస్థితిని అంతిమొందించుకునే లక్ష్యంతో నాలుగవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇవ్వటం జరిగిందని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో చెప్పారు

మంత్రివర్గంపై వచ్చిన విశ్వాస రాహిత్య తీర్మానం మీద జరుగుతున్న చర్చలో జోక్యం కల్పించుకుని శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సంగతి చెప్పారు. వ్యవసాయోత్పత్తి విషయంలో ప్రభుత్వ దీర్ఘకాలిక విధానాన్ని, ఇటీవల రూపొందించబడిన ఆహార విధానాన్ని ఈ సందర్భంలో ఆయన వివరించారు.

వర్షాలు ఆలస్యంగా పడటంవల్లనూ అకస్మాత్తు "వడగాడ్పుల" వల్లను మార్కెట్‌లోకి తగినంత సరుకు రానందువల్ల ఇటీవల ఆహార ధాన్యాల ధరలు పెరిగాయనీ, ఇప్పుడు వర్షాలు ప్రారంభమైనందున ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడవలసి వుందనీ, రైతులు తమవద్ద ఉన్న నిల్వలను బయట పెట్టిన మీదట వినియోగదారులకు పరిస్థితి మెరుగు అవుతుందనీ ఆయన వివరించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు. "గత నెలలో పరిస్థితి నిరుత్సాహకరంగా ఉంది. వర్షం బురుపు ఒక నెల ఆలస్యంగా ప్రారంభమైంది. చాలా ఖాలం పడగాడ్పులు వీచాయి. నిజానికి ఈ అభిశంసన తీర్మానం వచ్చినప్పుడు పరిస్థితి నిరాశజనకంగా ఉంది. డిసెంబరు వర్షాలు పడటమే ఈ అభిశంసన తీర్మానానికి తగిన సత్యత్తర మనిచెప్పవచ్చు."

వ్యవసాయ రంగంలో సాధించిన అభివృద్ధిని గూర్చి ప్రతి పక్షాలవారు చేసిన విమర్శలకు సత్యత్తరమిస్తూ, గత పది సంవత్సరాల ఉత్పత్తి లెక్కలను పరిశీలించినట్లయితే "ఈ గంగంలో మనం సాధించిన పురోగతును చూచి సిగ్గు పడవలసిన అగత్యమేమీకాదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. 1961—62 సంవత్సరంతో అంతమైన పది సంవత్సరాలలో సాధించిన ఉత్పత్తి పరే దేశం సాధించి

(మిగతా 5 వ పేజీలో)

కాశ్మీర్ సంఘర్షణపై సోవియట్ తాటస్థ్యం

సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని భారత్, పాకిస్తాన్‌లకు విజ్ఞప్తి

మాస్కో, ఆగస్టు 24:

కాశ్మీర్‌లో కొత్తగా సంభవించిన సంఘర్షణను పరిష్కరించుకోవడంలో విజ్ఞతను, నిగ్రహాన్ని చూపవలసిందిగా భారత్, పాకిస్తాన్ దేశాలకు సోవియెట్ యూనియన్ విజ్ఞప్తి చేసింది

హిమాలయ సరిహద్దులోని రాష్ట్రంలో కొత్తగా చెలరేగిన పోరాన్ని నిలిపివేయడం తప్పనిసరి అని నేడు కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' పేర్కొంది.

సోవియట్ నాయకులు జాగ్రత్తగా చేసే ఆలోచనకు యీ పత్రిక అవకాశమిచ్చిన తటస్థ విధానం ప్రతిబింబంగా ఉన్నదని భావించబడుతోంది.

భారత, పాకిస్తాన్‌లలో ఎవరిని తప్పుపట్టడం అనే విషయంలో సోవియట్ యూనియన్ స్పష్టమైన విధానాన్ని అవలంబించ దలచుకొనలేదని ప్రావ్దా స్పష్టం చేసింది.

ఈ పత్రిక ఇలా పేర్కొంది : "సంఘటనలన్నీ ఎవరి సమాచారం యథార్థంగా దగ్గరగా ఉన్నదనే విషయాన్ని మేము ఇక్కడ నిర్ణయించదలుచుకోలేదు. సంఘర్షణను, రక్తపాతాన్ని వెంటనే నిలిపివేయడానికి ఒక మార్గాన్ని కనుగొనడమే ప్రధాన విషయం"

కాశ్మీర్‌లో సంఘర్షణలు యీ వివాదంలో ప్రత్యక్షంగా ఇరుక్కొనియున్న ఉభయ పక్షాలకు ప్రయోజనకారి కావన్న విషయంలో అనుమానం ఏమీలేదు.

భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడానికి సంఘద్రోహశక్తులు కాశ్మీర్ సంఘర్షణను సాకుగా ఉపయోగిస్తున్నారని ప్రావ్దా పేర్కొంటుంది. స్పష్టం చేసింది.

హిమాలయ సరిహద్దులోని రాష్ట్రంలో కొత్తగా చెలరేగిన పోరాన్ని నిలిపివేయడం తప్పనిసరి అని నేడు కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' పేర్కొంది.

"కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమన్న వైఖరిని సోవియట్ యూనియన్ పునరుద్ఘాటించింది. ప్రస్తుతం కాశ్మీర్‌లో నెలకొని వున్న పరిస్థితిని భారత పాకిస్తాన్ దేశాలు శాంతియుతంగా పరిష్కరించుకోగలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

"కాశ్మీర్‌లో రక్తపాతం నిలవరించాలన్న కీలక క్రింద "ప్రావ్దా" ప్రచురించిన సంపాదకీయం ఈ సంగతి స్పష్టం చేసింది.

"భారతదేశంలో ఒక రాష్ట్రమైన జమ్మూ—కాశ్మీర్ నుంచి ఆందోళనకరమైన వార్తలు అందుతున్నాయి." అన్న వాక్యంతో [illegible] ప్రారంభమైంది.

అక్రమ ప్రవేశకులు పాకిస్తాన్ నుంచి వచ్చారని ప్రావ్దా పేర్కొనలేదు గాని, "ఇరువు వైపులనుంచి ఉన్న ఈ ఉభయ దేశాల మధ్య సాయుధ సంఘర్షణలు ప్రారంభమయ్యాయి"నీ తెలియచేసి, వారు పీకి కాశ్మీర్ సంఘర్షణను సాకుగా ఉపయోగిస్తున్నారని స్పష్టం చేసింది.

రాల్ఫ్‌బంచ్‌ని పంపే యోచన విరమణ

థాంట్ ప్రకటన: జనరల్ నిమ్మోను వెంటనే న్యూయార్క్ రావలసిందిగా ఆదేశం

ఐక్యరాజ్య సమితి, ఆగస్టు 24:

భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలు పెట్టిన షరతుల దృష్ట్యా, సమితి రాజకీయ వ్యవహారాల సహాయ కార్యదర్శి డాక్టర్ రాల్ఫ్ బంచ్‌ను ఆ దేశాలకు పంపే యోచన ప్రస్తుతానికి విరమించామని, ఊథాంట్ నేడు చెప్పారు.

భారత, పాకిస్తాన్ దేశాలకు సంబంధించిన, ఐక్యరాజ్య సమితి సైనిక పరిశీలకుల బృందం నాయకుడ్ని, వెంటనే న్యూయార్క్ తిరిగి రావలసిందిగా, ఆయన ఆదేశించారు.

కాశ్మీర్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి శాంతికి భంగకరమని ఆయన అన్నారు.

ఊథాంట్ ఇలా ప్రకటించారు :

"కాశ్మీర్‌లో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితి, శాంతికి తీవ్రమైన ప్రమాదాన్ని సూచిస్తున్నది. ఈ విషయం నాకు చాలా ఆందోళన కలిగిస్తున్నది. అందువల్లనే పోరు విరమణ ఉల్లంఘనల నివుదలను, రేఖ పొడవున హామూలు పరిస్థితి పునరుద్ధరణను సాధించేందుకు ఉభయ ప్రభుత్వాల ప్రతినిధుల లోనూ గత రెండు వారాలుగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపాను.

"అదే విధంగా, ఉభయ ప్రభుత్వాల అధికారులకు నా ఆందోళన తెలియజేయించి, పరిస్థితి మరింత క్షీణించకుండా పోరు విరమణ రేఖ వెంట ప్రశాంత పరిస్థితి ఏర్పడేందుకు అవసరమైన మార్గాలను కనుగొనేందుకు, ఒక ప్రతినిధిని పంపాలని కూడా నేను భావించాను.

"డాక్టర్ రాల్ఫ్ బంచ్‌ను ప్రతినిధిగా పంపదల్చిన విషయం ఆగస్టు 20 వ తేదీన ఉభయ పక్షాలకూ తెలియజేయడం జరిగింది. ఉభయ ప్రభుత్వాలు డాక్టర్ బంచ్ రాక విషయమై పెట్టిన షరతులను బట్టి చూస్తే, ఆయన యాత్ర ప్రస్తుతం అసాధ్యమనిపించి సందర్భోచిత విరమించుకోవటం జరిగింది.

పోరుఖ్ పూర్ వద్ద పోలీసు కాల్పులు: ఇద్దరి మృతి

గోరఖ్‌పూర్, ఆగస్టు 24 నేటి ఉదయం ఇక్కడకు అయిదు మైళ్ళ దూరంలో వున్న ప్రభుత్వ ఎరువుల కర్మాగారం గేటు వద్ద మూగిన గుంపుపై పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు మరణించారు. మరి తొమ్మిది మంది గాయపడ్డారు

ఫ్యాక్టరీకోసం స్వాధీనం చేసుకున్న స్థలాల స్వంత దారులను పరిరక్షించాలని ఆందోళన జరుపుతున్న కొందరు ప్రజాసోషలిస్టులు ఫ్యాక్టరీ ఆవరణలోకి కార్మికులు ప్రవేశించకుండా నిరోధించారని, ఫ్యాక్టరీ గేటువద్ద పెద్దగుంపు చేరినదని, ఇక్కడకు అందిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

పోలీసులు జోక్యం చేసుకున్నప్పుడు; వారిపై రాళ్ళురువ్వడం జరిగిందని, ఫలితంగా ఒక హెడ్‌కానిస్టేబుల్, కొందరు పోలీసులు గాయపడ్డారని తెలుస్తున్నది.

లాఠీఛార్జీవల్ల ఫలితం లేకపోయి, గుంపు ఇంకా రాళ్ళురువ్వడం మానకపోవడంవల్ల, పోలీసులు కాల్పులు జరిపారు.

ఆందోళన జరుపుతున్న కొందరిని పోలీసులు అరెస్టు చేశారు.

కెనడాలో వుండగా జాన్సన్‌ఫోన్ చేయలేదు

రాజ్యసభలో శ్రీ శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 24—తాను కెనడాలో వుండగా అమెరికాలో పర్యటించవలసిందని అమెరికా అధ్యక్షుడు జాన్‌సన్ తనను ఆహ్వానించలేదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు రాజ్యసభలో పేర్కొన్నారు.

'టెలిఫోన్' కాల్ రానందున శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు ప్రధాన మంత్రి సమాధానమిచ్చారు.

విదేశాంగ శాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అంతకుముందు శ్రీ అబ్దుల్‌ఘనీ ప్రశ్నకు సమాధానమిస్తూ అమెరికా అధ్యక్షుడు ప్రధాన మంత్రిని వీలు చూచుకుని అమెరికాలో పర్యటించవలసిందిగా ఆహ్వానించాలని తెల్పారు. ఆ పర్యటనకు ఇంతవరకు తేదీ నిర్ణయించలేదని శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, ఆగస్టు 24:

ప్రారంభం ధర	29.75
ముగింపు ధర	29.73



ధూమపానమునకు, బహుళీకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా

పనామా

ఇవి చివరి పీల్చుపరకూ మంచివి

ప్రత్యేకతతో చేయువారు,
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT. (P) 634 TL Greens' Advtg.

విద్యాప్రయోజనములు

హోమియోపతి పోస్టుద్వారా చదివి, M.D.H., Diploma పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. గవర్నమెంటు రిజిస్ట్రేషన్‌కూడ ఏర్పాటుచేయబడినది. వివరములకు వ్రాయండి
Hind Homeopathic College,
(A. P. M. Sonepat. (P.B.)

ఇంజినీరింగ్ విద్యలు

ది సివిల్ ఇంజినీరింగ్ కాలేజి, మచిలీపట్నం (రిజిస్టర్డు) స్థాపితము - 1955 కేంద్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వములచే B. E. డిగ్రీకి సమానముగా రికగ్నయిజ్ కాబడిన AMIE పరీక్షలకు శ్రేష్టమైన కోర్సులుకలవు. హాయ్యర్ సెకండరీ, P U C., B.Sc., (I st year) B A., B Sc., L.C.E., L M E. లకు ప్రత్యేక కోర్సులు కలవు. AMIE సంస్థనన్నింటికన్న హెచ్చు పరీక్ష ఫలితములు. ప్రాస్పెక్టసు, అప్లికేషను కొరకు ప్రిన్సిపాల్‌గారికి రూ. 1—25పైసలు M. O. పంపవలెను. చేర్చుకొను తేదీ 20—8—65 వరకు పొడిగించబడినది.

హైదరాబాద్, వరంగల్, ఏలూరు, కాకినాడ, విశాఖపట్నం, రాజమండ్రి, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు—ప్రజల పిలుపు ననుసరించి

పర్యటన కార్యక్రమము

మీ జబ్బులన్నింటికి
కవిరాజ్
పండిట్
దుర్గాదత్తశర్మ
వైద్య వాచస్పతిని సంప్రదించండి.

హైదరాబాద్ : 1 సెప్టెంబర్ (సా. 4.00 నుండి రా. 7.30) 2 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.30) తాజ్ మహల్ హోటల్, కింగ్‌కోటిరోడ్, ఫోన్ : 35591.

వరంగల్ : 3 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 4.00) హోటల్‌నటరాజ, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, స్టేషన్‌రోడ్, ఫోన్:262

ఏలూరు : 4 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 4.00) వసంతమహల్ లాడ్జి, ఫోన్ : 90—ఎ.

కాకినాడ : 5 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00) మోహన్‌కవ్‌లాడ్జి, వల్లభాయ్‌వీధి. ఫోన్: 261

విశాఖపట్నం : 6 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00 వరకు) హోటల్ ఊటి, డాబాగార్డెన్స్ ఫోన్ : 2331

రాజమండ్రి : 7 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00) శాంతినివాస్, ఫోన్ : 267.

మచిలీపట్నం : 8 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి మ. 2.00) ఇంద్రభవన్ హోటల్ ఫోన్ : 16.

విజయవాడ : 8 సెప్టెంబర్ (సా. 4.00 నుండి రా. 7.30), 9 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.30) వెల్‌కం హోటల్, సులతిల్డింగ్, గాంధీనగర్, ఫోన్ : 286.

గుంటూరు : 10 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00) ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్, ఫోన్ : 181.

నెల్లూరు : 11 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00) హోటల్ అజంతా ట్రంక్‌రోడ్, ఫోన్ : 100.

క్షణంకూడ ఆలస్యముకాకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.

పై కార్యక్రమము గుర్తుంచుకొని వారి గొప్ప వైద్యసుఖాలను పొందండి.

* గుండెజబ్బులు * భగందరము * కీళ్ల నొప్పులు * పరమము దవుడ్యాయము * మూర్ఛ * ఉబ్బసము * జీర్ణశక్తి వ్యాధులు * అలిమూత్రము * మూలవ్యాధులు * విషరక్తములు * శ్వేతకుష్ఠు * నరవ్యాధులు. ఇవి కాక మరియు మరెన్నో అనేక విధాలుగా :

KALPA PHARMACY
NAVARATNA CHOWK
JULLUNDUR CITY
EAST PUNJAB
KP NE (2)

వెనిస్ ఉత్సవంలో 'చారులత' చిత్రం

వెనిస్, ఆగస్టు 23 :

వెనిస్‌లో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవం పోటీకి పాల్గొనని చిత్రాల జాబితాలో శ్రీ సత్యజిత్‌రాయ్ నిర్మించిన 'చారులత'ను చేర్చారు.

"చక్కెర బొమ్మ సాహసాలు" అనే పిల్లల చిత్రం, "మన జాతీయ క్రీడ హాకీ", "గుజరాత్‌లోని పర్వత దేవాలయాలు" డాక్యుమెంటరీ చిత్రాలుగా ప్రదర్శించబడతాయి.

ప్రింటింగ్ మెషినరీ

ప్రెస్ సంబంధమైన రూలింగ్ మెషిన్లు, టైపుకేసులు, మోడలైనవి తయారు చేయువారు. ఎస్. పి. ఎస్. వాసన్ ప్రెస్, 44, కాలాతియప్ప ముదలివీధి, మద్రాస్—7, పి. బి. నెం: 489 ఫోన్: 33753.

వేలము అప్పగింత

ఇటీవలనే కట్టబడి, వెస్ట్రెక్స్ డబుల్ ప్రొజక్టర్లు, ఫర్నిచరు, ఫిట్టింగులు, బిల్డింగులు, షెడులు, పార్కింగ్‌లాట్‌తో, పాలవాకిలి పేట, మద్రాసు.21 నందుగల, "మహారాజా టాకీస్" మద్రాస్ హైకోర్టువారి ఉత్తర్వుల ప్రకారము, 12—9—65 తేదీ ఉ. 10గంటలకు, పై టాకీస్ ఆవరణములోనే మద్రాస్, మద్రాసు—1 వారిచే, వేలము వేయబడును.

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు కాని "మా కేష్ ఆంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వానిని నల్లగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరుచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు 10/-
Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaya)

భారత్ హెవీ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్

యూనిట్: రామచంద్రాపురం
హైదరాబాద్ — 32
అడ్మిహాక్ టౌన్ షిప్ కమిటీ

టెండరు నోటీసు నెం : 4/65
సైకిల్ రిపేరింగు మరియు హైరింగ్ షాపు పెట్టుకొనుటకు

రామచంద్రాపురం, భారత్ హెవీయెలెక్ట్రికల్స్ లిమిటెడ్ వారిచే యిజారాకు యివ్వబడు ప్రదేశమునందు సైకిల్ రిపేరింగు మరియు హైరింగ్ షాపు పై టవున్‌షిప్‌నందు పెట్టుకొనుటకై యీ వ్యాపారములో మంచి అనుభవముగలిగి, ఆర్థికస్థోమత గల వ్యక్తుల నుండియు లేక ఫరమ్‌లనుండియు సీలువేసిన కవర్లలో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ యిజారా కాలము 3 యేండ్లు అమలులో వుండగలదు. దరఖాస్తులు యీ క్రింది సంతకముదారునకు 6—9—65తేదీనమధ్యాహ్నం 3 గంటలకు గాని లేక అంతకు ముందు గాని చేరునట్లు పంపుకొనవలెను. అదే దినము మధ్యాహ్నము 3—15 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే సీలువేసిన కవర్లు తెరువబడును. దరఖాస్తునందు అనుభవము, స్థితి పెట్టుబడికి గల ధనము వగైరా వివరము లన్నియు తెలుపుకొనవలెను. దరఖాస్తుదారులు అకౌంట్సుఆఫీసరు, భారత్ హెవీ యెలెక్ట్రికల్స్ లిమిటెడ్, రామచంద్రాపురం, హైదరాబాద్—32 వారికి లాభముగా, రు 100/— ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ము క్రింద చెల్లించవలెను.

గమనిక: (1) ఎర్నెస్టు, డిపాజిట్టు సొమ్ము లేకుండా పంపిన సీల్డు కవర్లు వెంటనే నిరాకరించబడును.

(2) ఏ కారణములు తెలుపకయే, యీ క్రింది సంతకమువారు దాఖలైన యే టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని నిరాకరించు అధికారము కలిగియున్నారు.

(3) ఎన్నుకొనబడిన దరఖాస్తుదారుడు సైకిల్ రిపేరు మరియు హైరింగ్ షాపు నడుపుకొనుటకై ఒక అగ్రిమెంటు వ్రాసియిచ్చి, రు. 500/— సెక్యూరిటీ డిపాజిట్టుగా చెల్లించవలెను పంస్థవారు నిర్ణయించు అద్దెకూడా చెల్లించవలెను

సి శ్రీరాములు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఆగస్టు 24. కె. ఇయి ఎక్స్‌ఛేంజ్ అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	75 80
2. చక్కి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	66 68
4. సజ్జలు	102—130
5. కందులు	80—90
6. పెరకందులు (చిన్నవి)	80—83
7. పెసలు	78—81
8. మినుములు	67—74
9. లంకెలు	
10. శనగలు	135—140
11. ఉలవలు	66 68
12. బెల్లము	33 45
13. మిర్చి	160 210
14. చింతపండు	150 210
15. ఉల్లిగడ్డ	18—25
16. గోధుమలు	120—135
17. ఎర్ర గోధుమలు	105—109
18. మక్క గోధుమలు	110—117
19. కుసుమలు	80 85
20. నువ్వులు	150—180
21. ఇలాతి పలుకు చిన్నది.	125—130
22. ఇలాతిపలుకు పెద్దది	160—165
23. ఆముదాలు	88—92
24. వతి గింజలు	60—61
25. మంచినూనె	
26. పెద్ద కుదివెళ్ళు	123—128
27. చిన్న కుదివెళ్ళు	113—118
28. మిరపవిత్తు	91—95
29. పెసరవిత్తు	115—118
30. శనగవిత్తు	
31. సీతాఫలవిత్తు	120—125
32. లంకవిత్తు	
33. ధనియాలు	170—210
34. ఇలాతికాయ	67—75

వెండి మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 24. సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధిఖాంబజార్ బజార్. హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 295—00
2. వెండి 10 గ్రాములు	రు. 3.00

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఆగస్టు 24 :

వెండి కిలోగ్రాం	రు. 307—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు 3—10

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలోగ్రాములు రెడి రు. 306—00

వేరుశనగకాయలు

బోల్డు 80 కిలోగ్రాములు	
నుపీరియర్	
కోడై పట్టాణి	రు. 120-00

ఆముదం

100 కిలో గ్రాములు

తిరువలూరు	రు. 215—00

కొబ్బరినూనె

కోచిన్ ఎం. ఎస్.	రు. 80—00
ఆలోప్	రు. 79—00
రాజా	రు. 79—00

వేరుశెనగపిండి

72 కిలో బస్తా రు 36—00

ఆలపాటి స్మారక ఉన్నత పాఠశాల

గుంటూరులో స్థాపనకు కృషి

నిడుబ్రోలు, ఆగస్టు 24 : మాజీమంత్రి స్వర్గీయ ఆలపాటి వెంకట్రామయ్య స్మారకార్థం గుంటూరులో ఉన్నత పాఠశాల ఏర్పాటు కానున్నది.

తెనాలి, గుంటూరులలోని ప్రముఖులతో ఆలపాటి వెంకట్రామయ్య ఉన్నతపాఠశాల స్మారకసంఘం ఏర్పాటు అయినట్లు, కన్వీనర్ శ్రీ భువనం కోటిరెడ్డి తెల్పారు.

వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఉన్నత పాఠశాల ప్రారంభించేందుకు చరుకుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. శాసనసభ, శాసన మండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, పత్రికా రచయితలు ఈ సంఘంలో సభ్యులుగా వున్నారు.

రాష్ట్ర వార్తలు

చింతలపూడి, పోలవరం ప్రాంతంలో అనావృష్టి

పంటలు దెబ్బతిన్నాయని కలెక్టర్ వివరణ

నరసాపురం, ఆగస్టు 23 : నిన్న ఇచ్చటకు వచ్చిన జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. శివరాము కలసుకొని జిల్లాయందలి పరిస్థితులు అడగ్గా చింతలపూడి, పోలవరం, తాలూకాలయందలి చాలా గ్రామాలు వర్షాలు లేని కారణంగా ప్రతి సంవత్సరం దెబ్బతిన్నా ప్రతి సంవత్సరం కంటే ఈ ఏడాది ఈ తాలూకాలలో చాలా తక్కువగ భూములు సాగు కాబడినాయని, ఈ తాలూకాలలో, ¼ వ భాగము పొలాలు ఊడ్చకుండా వదలివేశారని అన్నారు. అలసత్యంగా సాగుకాబడిన పొలాలకు ఎరువులు సరఫరా చెయ్యటం జరుగుతుందనికూడా తెలియజేశారు.

జిల్లాలో ఆహార సమస్యను గురించి అడగ్గా బియ్యం పుష్కలంగా జిల్లాలో లభ్యమవుతోన్నదని, అవసర సమయాల్లో వినియోగించడానికి 9వేలటన్నుల బియ్యం (చాలా భాగం లక్కిట్లు) తాడేపల్లిగూడెం, భీమవరం గిడ్డంగులలో నిల్వయుంచబడినవని అన్నారు. (స్వ.వి.)

విజ్ఞాన వివర్ధిని పరిషత్తు వార్షికోత్సవం

గుంటూరు, ఆగస్టు 23: స్థానిక అరండల్ పేటలోని శ్రీమోహనరంగనాయకస్వామివారిఆలయంలో ఈ నెల 17వ తేదీన విజ్ఞాన వివర్ధిని పరిషత్ వార్షికోత్సవం, గీతాపఠన ప్రదానోత్సవం జరిగాయి. జిల్లా అడిషనల్ జడ్జి శ్రీ జి. ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించారు. వారు గీత సంస్కృత భాషల ప్రాముఖ్యతను వివరించి వాటి ప్రచారానికై యీ పరిషత్తు చేయు కృషి యెంతయు ప్రశంసింప దగినదన్నారు. పరిషత్ కార్యదర్శులు శ్రీమాన్ వి. వి. నరసింహాచార్యులు పరిషత్ నిర్వహించుచున్న కార్యకలాపములను గూర్చి వివరించారు. సీమ్మట శ్రీ ఎస్. వి. దీక్షితులు గీతాప్రాశస్త్యాన్ని గూర్చి ఉపన్యసించారు.

పరిషత్ జరుపు పరీక్షలకు పరీక్షాధికారులుగా నుండి పరీక్షలన్నిటినీ నిర్వహించిన పండితులకు సన్మానాలు జరుపబడినవి. తర్వాత పరిషత్సర్టాన నిర్వహింపబడు నాట్య కళాశాలకు ప్రధానాచార్యులైన శ్రీ చింతా రాధాకృష్ణమూర్తి గారిని నూట పదియార్లతో పరిషత్ అధ్యక్షులగు శ్రీ కేసానపల్లి సుబ్బారావు సన్మానించారు. నాట్య కళాశాలలో శిక్షణ బడినవి చి. కె. రఘు, కుమారి జె. భారతి లక్ష్మి అను బాల బాలికలు కూచిపూడి సాంప్రదాయకమైన భరతనాట్యం చేసి సభ్యులను సంతోషపెట్టారు. అంతట పరిషద్గీతా సంస్కృత పరీక్షలలో జయ మందిన బాల బాలికలకు పట్టములు, ఉత్తములకు బహుమానములు అధ్యక్షులచే నొసంగబడెను. పరిషత్ అధ్యక్షుల వందన సమర్పణతో సభ ముగిసింది.

దొనకొండ రైల్వే కార్మికుల సమావేశం

దొనకొండ, ఆగస్టు 23 : స్థానికరైల్వే కార్మికుల సమావేశం ఈ నెల 20 వ తేదీన ఇక్కడ శ్రీ పి. దొరైస్వామి అధ్యక్షతన జరిగింది. సదరన్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి శ్రీ కె. సూర్యనారాయణమూర్తి ఈ సమావేశంలో ప్రసంగిస్తూ సహేతుకమైన కోర్కెల సాధనకు సంఘాన్ని పటుపరచవలసిన అవ్యవకతను వివరించారు.

విజయవాడ మెకానికల్ బ్రాంచి కార్యదర్శి శ్రీ పి. హెచ్. శ్రీహరిరావు మాట్లాడుతూ అఖిలభారత రైల్వేమెన్ ఫెడరేషన్ ద్వారా కార్మికుల శ్రేయస్సుకు కృషిచేస్తున్న మజ్దూర్ యూనియన్‌ను బలపరచవలసిందని విజ్ఞప్తి చేశారు. మజ్దూర్ యూనియన్ స్థానిక శాఖకు ఈ దిగువ వారితో తాత్కాలిక సంఘాన్ని ఎన్నుకున్నారు.

సర్వశ్రీ పి. దొరైస్వామి (అధ్యక్షుడు), ఎ. రామారావు (కార్యదర్శి), పి. దేవదానం (సహాయ కార్యదర్శి), పి. కార్నేలియస్ (కోశాధికారి), అయిదుగురు సభ్యులు.

విశాఖపట్నంలో గ్రంథాలయవార్షికోత్సవం

విశాఖపట్నం, ఆగస్టు 23 : విశాఖపట్నం, అల్లిపురంలో 19వ స్వాతంత్ర్య దినోత్సవ పందర్భాన మహాత్మాగాంధీ విగ్రహము వద్ద శ్రీ ఎం. వి. రెడ్డి జాతీయ పతాకావిష్కరణ జరిపారు. శ్రీ యస్. యస్. యస్. రెడ్డి గారి సహాయమున బాల బాలికలకు మిఠాయి పంచడమయినది. శ్రీ ఎ. చిట్టిబాబు గారిచే గ్రంథాలయం సభ్యులు యాభయ్మందికి అల్పాహార విందు చేశారు.

సాయంకాలం శ్రీ రామ బాలభక్త గ్రంథాలయం పంచమ వార్షికోత్సవం పందర్భమున సభ జరిగినది. శ్రీ టి. యస్. యస్ రాజు (పురపాలక సంఘాధ్యక్షుడు) అధ్యక్షత వహించారు. గ్రంథాలయం అధ్యక్షులు శ్రీ యస్. వి. రెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ పాలరామరెడ్డి కార్యదర్శి నివేదిక చదివారు. శ్రీ టి. యస్. యస్. రాజు గారు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఛాయా చిత్రము ఆవిష్కరించారు. శ్రీ రాంభట్ల లక్ష్మీ నారాయణ శాస్త్రి స్వామి వివేకానంద ఛాయా చిత్రము ఆవిష్కరించారు.

శ్రీ ఎస్. నాగభూషణరావు (ఛాయా చిత్రములు వ్రాసిన వారు) శ్రీ కుప్పిలి లక్ష్మీ నరసింగరావు (రచయిత) గార్లకు ఇద్దరు శాలువను, పూలదండలు వేసి ఘనంగా సన్మానము జరిగింది.

ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యాలయం

శ్రీ సిద్దారెడిచే ప్రారంభోత్సవం

ఖమ్మం, ఆగస్టు 23: ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యాలయానికి ఇటీవలఇక్కడ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కీలం సిద్దారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ లక్కినేని వెంకటనరసయ్య అధ్యక్షత వహించారు. సర్వశ్రీ కోట పున్నయ్య (ఎం. పి.) హిరాలాల్‌మోరియా (ఎం.ఎల్.సి.) కట్టల శాంతయ్య (ఎం. ఎల్. ఎ.) జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ హమ్మద్‌ఇస్మాయిల్‌గారలు ఉపన్యసించారు.

పురప్రముఖులు శ్రీ గెల్లా కేశవరావు (పురపాలక సంఘం మాజీ అధ్యక్షుడు) శ్రీ ఎ. బాలకృష్ణ, కోనపట్టాభిగారలు హాజరయ్యారు. శ్రీ ఇస్మాయిల్ వందనసమర్పణతో సభ ముగిసింది.

విజయనగరంలో శ్రీ ఘంటసాలకు సన్మానం

విజయనగరం, ఆగస్టు 23 : "మద్రాసు నుంచి విదేశాలకు అనేక సాంస్కృతిక రాయబార వర్గాలు పంపబడుతున్నాయి. ఒక్క రాయబార వర్గంలో కూడా నా పేరు చేర్చక పోవడం విచారకరం" అని ప్రముఖ చలనచిత్ర నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు ఈ నెల 15వ తేదీన ఇక్కడ సంగీత కళాశాలలో తనకు ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాల తరపున పట్టు వస్త్రములు, ఫల, పుష్ప తాంబూలాదులతో శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావును సన్మానించారు. శ్రీ ఘంటసాల ప్రతిభను కొనియాడుతూ శ్రీయుతులు ద్వారం భావనారాయణ, వసంతరావు వెంకట్రావు, కె. వెంకటేశ్వరరావు, నటరాజ రామకృష్ణ, కర్రా ఉమామహేశ్వరరావు, పెమ్మరాజు రాజగోపాలరావు గారలు ప్రసంగించారు. (స్వ. వి)

నిడుబోలు పాఠశాలలో విజ్ఞాన భవనం

నిడుబ్రోలు, ఆగస్టు 23 : స్థానిక జిల్లా పరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూల్‌లో నూతనంగా నిర్మించిన విజ్ఞాన భవనమునకు పొన్నూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పాములపాటి అంకినీడు ప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ పి. నాథరదాసు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్తు అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ జి. సుబ్బారావు జాతీయ పతాకం ఎగుర వేశారు.

భవన నిర్మాణ సంఘం కార్యదర్శి డాక్టర్ వేజెళ్ల సుబ్బారావు వివేదిక చదివారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. వి. సుబ్బారావు, డాక్టర్ పి. కృష్ణ చౌదరి, పొన్నూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొత్తమాసు వెంకట కృష్ణారావు ప్రభృతులు ప్రసంగించారు. డాక్టర్ డి. వి. ఎ. ఆచార్య వందన సమర్పణ చేశారు.

నర్సంపేటలో పరపతి సంఘం ఏర్పాటు

నర్సంపేట, ఆగస్టు 23: ఇక్కడ నెహ్రూ పరపతి సంఘానికి 15వ తేదీన శ్రీ మచ్చా వెంకటాచలం ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పి. మల్లయ్య సంఘం కన్వీనర్‌గా సభ్యులను చేర్చించారు. నియమావళిని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ దిగువ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సర్వశ్రీ ఎ. పురుషోత్తం (అధ్యక్షుడు) కె. సాంబయ్య (ఉపాధ్యక్షుడు) పి. మల్లయ్య (ప్రధాన కార్యదర్శి) ఎ. జగ్గారావు, మచ్చా వెంకటాచలం (సహాయ కార్యదర్శి) ఆర్. లింగమూర్తి, జి. సాంబయ్య (కోశాధికారి)

వెంట్రప్రగడలో పశుగణాభివృద్ధి ఉపకేంద్రం ఏర్పాటు

వెంట్రప్రగడ, ఆగస్టు 23 : గుడ్లవల్లేరు ప్రాంతీయ పశుగణాభివృద్ధి కేంద్ర ఆధ్వర్యమున వెంట్రప్రగడ గ్రామములో ఉప కేంద్రము 15 వ తేదీన మధ్యాహ్నము స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రామమోహన్‌రావుచే ప్రారంభోత్సవము జరుపబడినది. గుడ్లవల్లేరు పశుగణాభివృద్ధి కేంద్ర వెటర్నరీ డాక్టరు యస్. వెంకటేశ్వరరావు ఈ ఉపకేంద్రము యొక్క ఉద్దేశ్యములను వివరించారు.

గ్రామ పంచాయితీ సర్‌పంచ్ శ్రీ వీరరాజు అతిథులను ఆహ్వానించి విందు గావించి.

పశ్చిమగోదావరిజిల్లా దస్తావేజు లేఖరుల సమావేశం

అత్తిలి, ఆగస్టు 23 : పశ్చిమగోదావరి జిల్లా దస్తావేజు లేఖరుల సంఘం సమావేశం ఇటీవల ఇక్కడ శ్రీ తలారి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది.

లోగడ లైసెన్స్‌పొందిన లేఖరులకు పరీక్షలులేకుండా చేయవలసిందని, కొత్తగా లైసెన్సులు పొందేవారికి పరీక్షలు 1967 వరకు వాయిదా వేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నూజివీడులో స్త్రీ హత్య

నూజివీడు, ఆగస్టు 20 : రాగు మహాలక్ష్మమ్మ (35 సం.లు.) అనే స్త్రీని పట్టపగలు ఒయ్యూరు ఎస్టేటు తోటలో ఒక వ్యక్తి కర్రతో పొడిచి చంపాడు.

నూజివీడు సబ్ ఇన్‌స్పెక్టర్, శ్రీ కె. రఘువులరావు 302 సెక్షన్ క్రింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణాజిల్లా కార్మికుల నిరుద్యోగి సమస్య

జిల్లా ఐ.ఎన్.టి.యు.సి రాయబారం

విజయవాడ, ఆగస్టు 23 : కృష్ణా జిల్లాలోని కార్మికులను ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి శ్రీ పి. రామకృష్ణారెడ్డి నాయకత్వాన ఒక రాయబార వర్గాన్ని ప్రభుత్వం వద్దకు పంపాలని నిన్న యిక్కడ జరిగిన కృష్ణా జిల్లా ఐ. ఎన్. టి. యు. సి. కార్యనిర్వాహక వర్గ సమావేశంలో తీర్మానించారు.

రాయబార వర్గంలోని యితర సభ్యులు శ్రీయుతులు సయ్యద్ అప్పలస్వామి, పోతినిచిన్న, పి. హెచ్. సుబ్బారావు, జిల్లా ఆఫీసును గవర్నరుపేటకు మార్చి జీతం మీద ఒకరిని ఏర్పాటు చేసేందుకు కూడా తీర్మానించారు.

జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ పి. రామకృష్ణారెడ్డి యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. సి. అర్గనైజింగు కార్యదర్శి, శ్రీ పి. హెచ్. సుబ్బారావు, శ్రీయుతులు వద్రె రాములు, పి. సోమసుందరం వివిధ అంశాల మీద ప్రసంగించారు. శ్రీ పోతిన చిన్న కార్యదర్శి నివేదిక సమర్పించారు.

సహకార సమాజ నిర్మాణం అవశ్యకత

శ్రీ బాల వీరరాఘవయ్య విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 23 : ధనికవాదంలోని దోషాలుకాని, స్టేట్ సోషలిజంలోని దోషాలుకూడా లేకుండా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సహకార సిద్ధాంతాలమీద జరగగలదని ఈ సాయంకాలము రోటరీ క్లబ్ ఆధ్వర్యాన బెజవాడ వైద్య సంఘంవారి హాలులో శ్రీ ఈడ్పుగంటి బాలవీర వీరరాఘవయ్య స్పష్టంచేశారు. అయితే సిద్ధాంతానికి, ఆచరణకు ఎంతో వైరుధ్యం ఏర్పడుటస్వాభావికం, అందువల్ల ప్రజాస్వామ్యం జయప్రదం కావటానికి అందుకు తగిన శిక్షణ, అవకాశము యిచ్చే సహకార ఉద్యమాన్ని విజ్ఞులు, విజ్ఞానవేత్తలు వెయ్యికళ్ళతో కనిపెట్టి ఉండి, సరిలయిన సలహాలిస్తూ, అవసరమైనప్పుడు విమర్శచేస్తూ సహకార సమాజ నిర్మాణానికి దోహదం చేయాలని విజ్ఞప్తిచేశారు.

ఒక్కొక్క దేశంలో ఆ దేశ అవసరాలు, సహజ శక్తులను బట్టి సహకార ఉద్యమం ఒక్కొక్క రీతిలో అభివృద్ధి చెందిందని వివరించి, ఒక్క భారతదేశంలో తప్ప ఇతర దేశాలన్నిటిలోను సహకార ఉద్యమం ప్రజా ఉద్యమంగా బయలుదేరిందన్నారు.

ప్రభుత్వానికి దూరంగాను, రాజకీయాలకు తటస్థంగానూ ఈ ఉద్యమం నిర్వహింపబడటం ఎంతైనా అవసరమని ఆయన స్పష్టంచేశారు. శ్రీ ఎస్. రామకృష్ణ ఈ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పాటిబండ్ల సుందరరావు ఉపన్యాసకుని పరిచయం చేశారు.

శ్రీ జి.డి. నాయుడు ఇంగ్లీషు మీడియం స్కూలుకు రోటరీ సభ్యులు శ్రీ జి. కామరాజు రు. 250 లకు చెక్కు బహూకరించారు. విద్యాలయం తరపున శ్రీ ఇరిప్ ఐ. హుస్సేన్ కృతజ్ఞతలతో స్వీకరించారు. శ్రీ జి.ఎస్.ఎన్. మూర్తి తన జన్మదినోత్సవ సందర్భంలో క్లబ్ సమాజ సేవకు రు.25లు విరాళమిచ్చారు. కార్యదర్శి శ్రీ మణి స్వాగతం చెప్పారు. శ్రీ పానుమంతరావు వందన సమర్పణ చేశారు.

పంజాబీసుబా కోర్కె

ఫతేసింగ్‌కు ప్రధాని హితవు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 'పంజాబుసుబా కావాలని ఆమరణ నిరశనవ్రతం పూనుతానని పట్టుదలగా వున్న అకాలీదళ్ నాయకుడు ఫతేసింగ్‌కు తన నిర్ణయంపై పునరాలోచన చేసి మార్చుకోమని ప్రధాని శ్రీ శాస్త్రి నేడు విజ్ఞప్తి చేశారు

కేంద్ర ఒప్పందం పై చర్చకు రాజ్యసభలో సమాధానం యిస్తూ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి యీ "ఫతేసింగ్" వ్యవహారం ప్రస్తావించారు. "దేశంలో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పుడు ఫతేసింగ్ వర్గం తమ నిర్ణయం పై పునరాలోచన చేయకపోతే అది చాల దురదృష్టకరమనే అనాలి" అని ఆయన అన్నారు.

ఈ సందర్భంలోనే ప్రధాని యితీపల తాను సంత్ ఫతేసింగ్‌తోను, అతని అనుయాయులతోను జరిపిన చర్చల గురించి పేర్కొన్నారు.

అందులో భాషాసమస్య ప్రాంతీయ సమానత్వము గురుద్వారా వద్ద జరిగిన దైవదూషణ సంఘటనలు ముఖ్యగు వాటిపైన చర్చించామని ఆయన చెప్పారు.

"మేము యీ విషయాలలోని లోపాలు యిరరత్రా జరిగిన అన్యాయాలు అన్నీ అరసి (ఫతేసింగ్) సంతృప్తి మేరకు తొలగింప చేస్తామని చెప్పిఉన్నాము. అని ప్రధాని అన్నారు. అతను ఏ దర్యాప్తులో ఉండగోరినా అందుకు మేము అవకాశం కల్పించుతామని కూడా చెప్పాము" అని శ్రీ శాస్త్ర

తారాసింగ్ పాక్ పర్యటన

మత ప్రయోజనాలకేనని అకాలీనాయకుని వెల్లడి

అమృతసర్, ఆగస్టు 23. పశ్చిమ పాకిస్తాన్‌లోని నాన్‌కేనా సాహిబ్‌కు తన పర్యటన పూర్తిగా మతప్రయోజనాలకు ఉద్దేశించినదని మాస్టర్ తారాసింగ్ నేడిక్కడ చెప్పారు.

ఏడుమాసాల ప్రవాసానంతరం నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చిన శ్రీ తారాసింగ్ తన నాన్‌కేనాసాహిబ్ పర్యటనకు రాజకీయాలతో ప్రమేయం లేదన్నారు. అక్కడ జరుగు మన్న అఖండపాఠ్ ఉత్సవం సందర్భంగా తాను వెడుతున్నానని, అక్కడ తాను గురు గ్రంథ సాహిబ్‌లోని వివరం భాగం చదువుతానని చెప్పారు.

పాకిస్తాన్‌లో తాను వున్న సమయంలో అక్కడ నాయకులెవర్నీ కలుసుకోనని, ఎవరైనా తనను చూడడానికి వస్తే నిరాకరించగలనని అన్నారు.

ప్రస్తుత కార్యక్రమాన్ని అనుసరించి శ్రీ తారాసింగ్ నేటి ఉదయం నాన్‌కేనా సాహిబ్ (గురు నానక్ జన్మస్థలం) వెళ్లి సాయంకాలం తిరిగి వస్తారు. తాను అక్కడ నుంచి తిరిగి వచ్చిన వెంటనే రాజకీయాలలో మరుకుగా పాల్గొనగలనని ఆయన అన్నారు.

పంజాబీ సుభా కోసం పంత్‌పట్టేసింగ్ చేస్తున్న కృషిని శ్రీ తారాసింగ్ సమర్థిస్తూ పంత్‌పట్టేసింగ్ ప్రాణ రక్షణకై వెంటనే ఆయన కోర్కె ఆమోదించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అయితే పంజాబీ సుభా ఏర్పడిప్పటికీ సిక్కులకు స్వయం నిర్ణయ హక్కు లేవాలన్న తన కోర్కె సాధన కోసం పోరాటం కొనసాగించాలని ఆయన అన్నారు.

భారత్ పాకిస్తాన్‌ల మధ్య ప్రస్తుత సంక్షుభితాలను గురించి ఆయన ప్రస్తావిస్తూ ఉభయ దేశాలకు మధ్య సామరస్య పూర్వకంగా పరిష్కారం కుదరాలన్నారు.

—:o:—

ఆంధ్రరాష్ట్ర డిస్టిలేరీ కార్మిక అత్యవసర మహాసభ సెప్టెంబర్ 5వ తేదీన గుంటూరు ఆరండల్‌పేట 4వ లైను పడమట్లి వారి బిల్డింగ్స్‌లో జరుగును.



విజయనగరం శ్రీ సంపత్‌కుమార్ వృత్యబృందంవారు ఒరిస్సా రాష్ట్రంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తూ రాజధాని భువనేశ్వరం వచ్చిన సందర్భంలో ఒరిస్సా గవర్నర్ శ్రీ ఎ. ఎల్. ఛోప్లా బృందం సభ్యులను రాజభవనంకి ఆహ్వానించారు. చిత్రంలో గవర్నర్ ఛోప్లా, ప్రముఖ నర్తకుడు శ్రీ డి. వై. సంపత్‌కుమార్, బృందం కార్యదర్శి శ్రీ గురజాడ సూర్యనారాయణమూర్తి వున్నారు

తోటవారిపాలెం పంపింగ్ పథకం

చీఫ్ ఇంజనీర్ శ్రీ మల్లారెడ్డిచే ప్రారంభోత్సవం

ఈపూరిపాలెం, ఆగస్టు 24 :

బాపట్ల తాలూకాలోని గలిపివారిపాలెం, ఈపూరిపాలెం, తోటవారిపాలెం, కొత్తపేట మొదలైన గ్రామాలకు చెందిన 5388 ఎకరాల గరువు భూమికి తోటవారిపాలెం పంపింగ్ పథకంనుండి నీరు వదలే కార్యక్రమానికి చీఫ్ ఇంజనీర్ శ్రీ పి. టి. మల్లారెడ్డి మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ స్కీముకు 1958 వ సంవత్సరములో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు. సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో ఈ పథకం పూర్తి చేయబడింది.

ఉదయము 10 గంటలకు జరిగిన ఈ కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి వేలాదిమంది రైతులు విచ్చేశారు. శానమండలి సభ్యులు శ్రీ అక్కిం కోటయ్య సభకు అధ్యక్షతవహించారు. పీరాల మాలు మిల్లు అధ్యక్షులు శ్రీ ప్రగడ కోటయ్య కూడా ప్రతిష్టావన గావించారు. అధ్యక్షులు శ్రీ కోటయ్యగారు మాట్లాడుతూ, యిలా చెప్పారు :

"ప్రభుత్వము అహారకొరతను తీర్చడానికి పంపింగుస్కీముల కెంతో ప్రాధాన్యత యిస్తున్నది. కృష్ణాజలాల నిర్మాణమువంన లక్షల ఎకరాలకు అదనంగా సరఫరా చేయడానికి అవకాశమేర్పడిన నీటిలో 50 వేల ఎకరాలు పంపింగు స్కీములద్వారానే ప్రభుత్వము నీరు సప్లయి చేసింది. అలాగే రైతులు కూడా యీ అవకాశాన్ని వినియోగించుకొని లభించిన నీరుద్వారా అధికోత్పత్తికి పూనుకున్నప్పుడే ప్రభుత్వాశయం సిద్ధించి, ఆహారకొరత తీరుతుంది. చిరకాలం కటికదారిద్ర్యబాధచే కుమిరిపోతున్న యీ గరువుప్రాంతం నేడు సస్యశ్యామలం కాబోతున్నది. ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తున్నాను. త్వరలో మురుగునీరు పథకాన్ని కూడా అమలుజరపాలి. ఈ స్కీముక్రింద యింకా త్రవ్వవలసివున్న కాలువపని కూడా పూర్తిచేసి దేవినూతల, పుల్లాయిపాలెం గ్రామం భూములకు కూడా నీరు సప్లయి చేయాలి.

శ్రీ ప్రగడ కోటయ్య ఈ స్కీము అలస్యంగా పూర్తికావడానికల్గిన కారణాలను వివరిస్తూ, పంపింగు స్కీములకు ప్రభుత్వం డబ్బు ఖర్చుపెట్టడానికి ముందుకు రానిసమయంలో ఈ ప్రాంతపు పరిస్థితులను ప్రభుత్వదృష్టికి తెచ్చి, దీనిని ఎలా సాధించింది వివరించారు. నేటి ప్రజాస్వామ్యములో ప్రజల ఉత్సాహము, శ్రద్ధనుబట్టి ఏ పనైనా జరుగుతుందని, అందుకు యీ స్కీము తార్కాణమని కూడా చెప్పారు.

శ్రీ మల్లారెడ్డిగారు మాట్లాడుతూ, రైతులు ఉత్సాహంతో ముందుకువచ్చి, అధికోత్పత్తికి పూనుకుంటే ప్రభుత్వం ఎంతైనా సహాయం చేయగలదని, భూముల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా బుణాలు భూమిరక్షణ బ్యాంకులద్వారా మంజూరు చెయ్య పూనుకున్నదని, రైతులు కోరితే పంటకాల్వలను కూడా ప్రభుత్వమే త్రవ్వించగలదని అన్నారు. ఇప్పుడున్న నీటిని బాగా వినియోగించుకొంటే ఒకటి రెండు సంవత్సరాలలోనే రైతులు కోరినట్లుగా మిగిలిన పంటకాల్వలు, మురుగుకాలువ త్రవ్వటానికి ప్రభుత్వం పూనుకొంటుందని తెలియజేశారు.

శ్రీ బూదాటి అదెయ్య సభికులకు స్వాగతం చెప్పారు.

శ్రీ మల్లెం కోటేశ్వరరావు చీఫ్ యింజనీరుగారికి రైతులతరపున విన్నపత్రం సమర్పించారు.

ఎలెక్ట్రికల్ యింజనీరు జె. వెంకటేశ్వరరావు, శ్రీ అచ్యుతుని రంగారావుగారలు కూడా ఉపన్యసించారు.

బోయినవారిపాలెం తరపున శ్రీ మల్ల వరపు పిచ్చయ్య మెమోరాండము సమర్పించారు.

శ్రీ రాచపాటి వెంకటేశ్వర్లుగారు వందన సమర్పణ చేశారు.

అభ్యుదయసంఘపక్షాన వచ్చిన పెద్దలందరిని పండ్లు, తాంబూలాలు యిచ్చి సత్కరించారు.

సమావేశానికి సూపరింటెండెంటు యింజనీరు శ్రీ వెంకటపతిరాజు, ఎగ్జిక్యూటివ్ యింజనీరు (తెనాలి) శ్రీ నాగేంద్రరావు, యితర అసిస్టెంటు యింజనీరులు కూడా విచ్చేశారు.

సరిహద్దుల రక్షణలో ప్రభుత్వం వైఫల్యం

లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : సరిహద్దులను రక్షించడంలోను, ప్రజలకు తగినంతగా ఆహారాన్ని సమకూర్చడంలోను, పొరహక్కులను కాపాడడంలోను కేంద్రప్రభుత్వం విఫలమైనదని కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణూచక్రవర్తి నిన్న లోక్‌సభలో ఆరోపించారు.

కేంద్రప్రభుత్వంపై శ్రీ ఎం. ఆర్. మసాని ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానంపై సభలో చర్చజరిగినపుడు శ్రీమతి చక్రవర్తి మాట్లాడుతూ, ప్రభుత్వం మొత్తం దేశం ఆర్థిక జీవనాన్ని కరువు కాటకాల పరిస్థితి తీసుకొనివచ్చిన దన్నారు.

భారత రక్షణ నిబంధనలను "దుర్వినియోగం" చేస్తున్నారని, ముఖ్యంగా ప్రజల హక్కులను హరించడానికి దానిని ఉపయోగిస్తున్నారని ఆమె విమర్శించారు.

శ్రీ ఎ. పి. శర్మ (కాంగ్రెస్) మాట్లాడుతూ, దేశం గడ్డుపరిస్థితిలోవున్న సమయంలో ఆందోళన జరపడం ఏ రాజకీయ పక్షానికి సముచితం కాదని అన్నారు.

గందరగోళ పరిస్థితిని సృష్టించాలని కమ్యూనిస్టులు భావిస్తున్నారని, అందుచేతనే వారు వివిధ ప్రాంతాలలో ప్రదర్శనలను నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కర్ణిసింగ్ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ, విదేశ శక్తుల నుంచి తీవ్రమైన ప్రమాదం ఎదురైన ఈ సమయంలో సభవారు సమైక్యంగా వుండవలసిన అవసరం ఎంతోవున్నదని చెప్పారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. హనుమంతయ్య ప్రసంగిస్తూ, సరిహద్దులలోని పరిస్థితిని సాకుగా తీసుకొని, దేశంలో కర్ఫ్యూలాన్ని సృష్టించడానికి ప్రతిపక్షాలు ప్రయత్నించరాదన్నారు.

జనసంఘం నాయకుడు శ్రీ యు. ఎం. త్రివేది తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీయుతులు పి. ఎల్. పటేల్, రాధేలాల్‌వ్యాస్, ఎల్. కె. ఖాదిల్కర్‌లు శాస్త్రి ప్రభుత్వం కృషిని బలపరుస్తూ, ప్రసంగించారు.

తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ మసాని మాట్లాడుతూ, కాశ్మీర్‌లోని పరిణామాల వల్ల భారత్‌కు ఎన్నోదేశాలవారు మిత్రులు కావలసివుండగా, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు మనలను ఏకాకిగా చేశాయని పేర్కొన్నారు.

కేంద్రంలోవున్న ప్రభుత్వం వెనారిటీ ప్రభుత్వమేనని, సూటికి 44.7 వంతుల వోటర్ల మద్దతుమాత్రమే దానికి కలదని, కనీస ఎన్నికలలో ఇది మరింతగా తగ్గిపోగలదని ఆయన అన్నారు.

న్యాయరీత్యా వచ్చేఏడాది ఆరంభంలో ఒరిస్సాలో ఎన్నికలు నిర్వహించవలసిందని, ప్రభుత్వానికి ప్రజల మద్దతు వుంటుందో లేదో తెలిసిపోగలదని ఆయన సవాలు చేశారు.

—:o:—

ఫైన్ ఆర్ట్స్, అప్లైడ్ ఆర్ట్స్ పరీక్షల ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 24: గత మే జూన్ నెలలో రాష్ట్ర సాంకేతిక విద్యాబోర్డు నిర్వహించిన ఫైన్ ఆర్ట్స్, అప్లైడ్ ఆర్ట్స్ ఆర్కిటెక్చర్ లో సర్టిఫికేట్, డిప్లమా పరీక్షలలో యీ దిగువ నెంబర్ల విద్యార్థులు కృతార్థులయ్యారు.

ఫైన్ ఆర్ట్స్ సర్టిఫికేట్ (డ్రాయింగ్, పెయింటింగ్.

78 నుంచి 83 86 87.

మోడలింగ్, శిల్పం

88 89 90.

అప్లైడ్ ఆర్ట్స్ (అప్లైడ్ డిజైన్)

68 మాత్రం.

కమర్షియల్ ఆర్ట్

69 నుంచి 77.

ఆర్కిటెక్చర్‌లో సర్టిఫికేట్

1 4 7 9 10 20 26 31 32 34 35 37 39 42 నుంచి 48 51 52 53 56 నుంచి 59.

ప్రాక్టికల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్, స్ట్రక్చరల్ మెకానిక్, సర్వే, లెవెలింగ్: 36 మాత్రం.

ఫైన్ ఆర్ట్స్‌లో డిప్లమా:—

డ్రాయింగ్, పెయింటింగ్.

95 నుంచి 99.

మోడలింగ్, శిల్పం.

100 102 103.

అప్లైడ్ ఆర్ట్స్‌లో డిప్లమా అప్లైడ్ డిజైన్

91 మాత్రం

కమర్షియల్ ఆర్ట్స్

92 93 94 171.

ఆర్కిటెక్చర్‌లో డిప్లమా.

112 115 118 124 130 నుంచి 134 138 139 141 నుంచి 145 147 నుంచి 151.

డ్రాయింగ్, కామర్షియల్ టీచర్స్ ట్రెయినింగ్ సర్టిఫికేట్ రోయల్.

104 నుంచి 109.

హయ్యర్: 110 111.

పాకిస్తాన్ బాధ్యత : కొలంబో పత్రికల వ్యాఖ్య

కొలంబో, ఆగస్టు 23: కాశ్మీర్‌లో పరిణామాలపై ఇక్కడ అధికార పూర్వకంగా ఏవీ ప్రకటన వెలువడకపోయినా, ప్రస్తుత పరిస్థితికి బాధ్యత పాకిస్తాన్‌దే నని స్థానిక పత్రికలు పరోక్షంగా కాని ప్రత్యక్షంగా కాని పేర్కొన్నవి.

వామపక్ష వార పత్రిక "ట్రిబ్యున్" కాశ్మీర్ స్థితిపై హామీనిస్తూ పొరవిర్వచానికి ప్రస్తుతం జరుగుతున్న యత్నం సాయుధ జోక్యం ద్వారా వివాదాన్ని అంతమొందించడానికి ఉద్దేశించినదనడంలో ఎట్టి సందేహం లేదని, పాకిస్తాన్ ఏమి సంజాయిషీ చెప్పినప్పటికీ శ్రీనగర్‌లోయలో ప్రస్తుత సాయుధ తిరుగుబాటుకు అయూబ్‌ఖాన్ ప్రభుత్వం ప్రోత్సాహం లేదే ఇది సాధ్యం కాదనడంలో ఎట్టి సందేహం లేదని పేర్కొన్నది.

సైనిక పార్గాలద్వారా తనకు అనుకూలంగా కాశ్మీర్ వివాదం పరిష్కార యత్నానికి అజాద్ కాశ్మీర్ వ్యవస్థను పాకిస్తాన్ ఉపయోగించుకున్నట్లయితే అపుడు భారత్—పాకిస్తాన్ సరిహద్దు యుద్ధ జ్వాలలను పెద్ద వేదిక కాగలదని పేర్కొన్నది.

పాక్ దుండగులనుంచి పట్టుబడ్డ ఆయుధాలు

కొన్ని నమూనాలు పార్లమెంటుభవనంలో ప్రదర్శన

న్యూఢిల్లీ, ఆగస్టు 24.

జమ్ము, కాశ్మీర్‌లోని వివిధ రంగాలలో పాక్ విద్రోహులనుంచి పట్టుబడ్డ కొన్ని ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, వార్తాప్రసార సాధనాలను నిన్న పార్లమెంటు సభ్యులకు ప్రదర్శించారు

ఆయుధాలలో చాలా భాగం పట్టుబడినవే. ఇవి ప్రస్తుతం అగ్రస్థావరాలలో భారతీయ భద్రతాదళాల అదీనములో ఉన్నవి.

పాక్ అక్రమ ప్రవేశకులనుంచి ఇంకా ఎక్కువగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, ఇతర పరికరాలు స్వాధీనం చేసుకొనబడ్డట్లు ప్రతిరోజూ వార్తలు వస్తున్నవి.

వాటిలో కొన్నింటిపై "పాకిస్తాన్ ఆర్డినెన్స్ ఫాక్టరీ" గుర్తులు ఉన్నవి. అయితే మెక్కువ ఆయుధాలపై ఈ గుర్తులను చెరిపివేశారు. వాటిలో కొన్ని విదేశాలలో తయారైనవి. పాకిస్తాన్ ప్రభుత్వం ఇచ్చిన విదేశీ మారకద్రవ్య సహాయంతో కొనుగోలుచేసినవి.

పాక్ ముష్కరులనుంచి స్వాధీనం చేసుకున్న కాటెల్ రైఫిళ్లు, స్టెన్‌గన్స్, తేలికరకం మరతుపాకులు, వేలాది రవుండ్లుకు సరిపడివచ్చే మందు గుండు సామగ్రి, వందలాది చేతిబాంబులు, సిగ్నల్ పరికరాలు, 2 లంగరాలు, మూడు లంగరాల మోర్టార్‌బాంబులు, 83 ఎం. ఎం రాకెట్లు, జైనాక్యార్లు, ఫిట్టర్స్, పరికరాలు మున్నగునవి కలవు.

ఈ పరికరాలను పొరవేషంలో ఉన్న పాకిస్తాన్ సైనికులనుంచి స్వాధీనం చేసుకున్నారు. వారు "బిబ్రాల్టర్‌దళం" లో భాగస్తులు. ఈ దళం ప్రధాన కార్యాలయం పశ్చిమ పాకిస్తాన్ లోని మురెద్ద వున్నది. ఈ దళం కమాండర్లంతా 1965 జూలై రెండవ వారంలో మురెలో సమావేశం అయినప్పుడు ఆయన తన వారి సుద్దేశించి ప్రసంగించారు. ఈ దళంపై పాకిస్తాన్ ఆధిపత్యం వున్నట్టు దానివల్ల తెలుస్తున్నది.

కరాచీ నుంచి 313 మంది కాశ్మీర్ వలంటీర్లు

కరాచీ, ఆగస్టు 24: పాక్ అతిక్రమణ దారులకు సహాయంగా రాగల 15 రోజులలో ఇక్కడవున్న కాశ్మీరీలు 313 మంది వలంటీర్లను కాశ్మీర్‌యుద్ధవిరమణ శ్రేణికి పంపగలరని స్థానిక వార్తాపత్రిక "డెయిలీన్యూస్" నిన్న సాయంకాలం ప్రకటించింది.

మొన్న ఇక్కడ జరిగిన కాశ్మీరీల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ పత్రిక వెల్లడించింది.

యుద్ధవిరమణ శ్రేణివద్దకు 313 మంది వలంటీర్లను పంపాలని ఆగస్టు 27వ తేదీన భాక్సర్ ఉద్యమం (సైనిక రాజకీయసంస్థ) తీసుకొన్న నిర్ణయం తర్వాత ఈ ప్రకటన వెలువడింది.

జరుగుతున్న ఈ వలస నిర్మాణంలో ప్రమాదం జరగడం ఇది రెండవసారి. గత ఏడాది జరిగిన ప్రమాదంలో ఇదే పరిస్థితిలో ఒక డివిజన్ ఇంజనీర్, అయిదుగురు కార్మికులు మృతి చెందారు.

ఉపాధ్యాయుల వేతనాలు పెంపుదల సాధ్యంకాదు

నాల్గవ ప్రణాళిక కేటాయింపులో లేదని విద్యామంత్రి శ్రీ చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23 :

ఉపాధ్యాయుల వేతనాల పెంపుదలకు నాల్గవ ప్రణాళికలో ఏమి కేటాయింపటం సాధ్యంకాదని, విద్యావిషయాల నిర్వహణ బాధ్యతి రాష్ట్రప్రభుత్వాలదని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం సి చాగ్లా చెప్పారు

అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య ప్రతినిధి వర్గానికి ఆయన పై విధంగా చెప్పారు.

ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వంవహించిన సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. రాయ్ (ఎం. ఎల్. సి.) శ్రీ చాగ్లాను కలుసుకొన్న అనంతరం పార్లమెంటు భవనం దెలుపల ఏర్పాటైన ఉపాధ్యాయుల సభలో మాట్లాడుతూ, "నిస్పృహతో తాము వెనుకకు వచ్చామన్నారు."

జాతీయ వేతనాల స్కేళ్ల అమలు, కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇస్తున్న పద్ధతిలో పెన్షన్, గ్రాడ్యుయిటీ అమలు జరపాలన్న ఉపాధ్యాయుల కోర్కెలను తీర్చడానికి కనీసం 500 కోటి రూపాయలు అవసరమని ఆయన చెప్పారు.

వేతనాల పెంపుదలకు, ధరల సూచితో కరువు భత్యం ముడిపెట్టడానికి రాష్ట్రాలకు తగుగ్రాంటులు పంజూరు చేయడానికి శ్రీ చాగ్లా వ్యతిరేకించినందువల ఉపాధ్యాయుల పరిస్థితి మరింతహీనం కాగలదన్నారు.

తమ "న్యాయసమ్మతమైన, సక్రమమైన" కోర్కెలను ఆమోదించేటట్టు చేయడానికై ఉపాధ్యాయులు కార్యాచరణ కార్యక్రమం రూపొందించడానికి సమాఖ్య కార్యవర్గం సమావేశం కాగలదన్నారు.

శ్రీ చాగ్లా సవాలును ఎదుర్కొనడానికి తాను సంసిద్ధత తెలిపానని, తాము ఎంతో కాలం వేచివుండజాలమని, పరిస్థితి మెరుగుపడడానికి మరణానికైనా సిద్ధమని తాను ఆయనకు వివరించానని ఆయన అన్నారు.

రాష్ట్రాలలో ఉద్యమాల నిర్వహణద్వారా తమ కోర్కెలను ఆమోదింపజేటట్టు చేయడానికి ఆందోళన జరపవలసిందని ఆయన ఈ సభకు వచ్చిన ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

మన సంక్షేమంకోసం, విద్యావిధానాలను మెరుగుపరచడానికి, దేశాభివృద్ధికి పోరాడాలని ఆయన సభికులకు విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యులు శ్రీ యశపాల్‌సింగ్, శ్రీ మణిరామ్‌బజ్రీ, శ్రీ బిరేన్ భట్టాచార్యలు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల కోర్కెలను బలపరచి, వారిపట్ల ప్రభుత్వం వైఖరిని విమర్శించారు.

—:o:—

పాక్‌ను ఖండిస్తూ నంబూద్రిపాద్ ప్రకటన

త్రివేండం, ఆగస్టు 24: కచ్ ఒప్పందం తర్వాత పాకిస్తాన్ కాశ్మీర్‌లోకి అక్రమ ప్రవేశదారులను ప్రవేశ పెట్టడం హేయమైన పని అని కేరళ అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన చేశారు.

ఈ పరిస్థితులలో ప్రభుత్వం అందరి మద్దతు తప్పక పొందడానికి అర్హత కలిగి ఉన్నదని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

వాణిజ్య పరిశ్రమలశాఖ, ఆంధ్రప్రదేశ్

ప్రకటన

హైదరాబాదులోని డిస్ట్రిక్టు లెవల్ ట్రైనింగ్ సెంటరులో దిగువ పేర్కొనబడిన వృత్తిపనులలో శిక్షణ పొందుటకు అర్హతగల ఆంధ్రప్రదేశ్‌లో నివసించు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వృత్తి పేరు	నెలవారి స్టయిఫండు	శాలీనసంఖ్య	శిక్షణ కాలము
	రు.		
1. బెత్తము మరియు వెదురు పని	50	15	ఒక సంవత్సరము
2. చేతి కాగితపు పని (బుక్ బైండింగ్, కార్డుబోర్డు తయారీ మొదలగునవి.)	50	15	"
3. లక్క సామాన్లు, విర్మల్ బొమ్మల పని.	50	15	"
4. చేనేత మరియు అద్దకము.	50	15	"
5. అల్లిక మరియు రంగు అద్దకము	50	15	"
6. టైపురైటింగ్ మరియు షార్టుహాండు :			
ఇంగ్లీషు	35	20	"
తెలుగు	35	20	"

అర్హతలు – (1) నుండి (5) వరకు ఉదహరించబడిన వృత్తులకు.

(1) అభ్యర్థులు 5—వ తరగతి ప్యాసై యుండవలెను.
(2) వృత్తిపనిలో 3 సం.లు అనుభవముకలిగి యుండవలెను.
(3) వయస్సు 17 నుండి 25 సం.లకు మధ్య ఉండవలెను.
(4) ఆ యా వృత్తులకు చెందిన గ్రామీణ కుటుంబములలోని అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును.

టైపురైటింగ్ మరియు షార్టుహాండు

(1) కనీసపు విద్యార్హతలు కలిగియుండవలెను. (మెట్రిక్యులేషన్)
(2) వయస్సు 16 నుండి 25 సం.లకు మధ్య ఉండవలెను.
(3) హైదరాబాదు, సికింద్రాబాదు నగరములలో నివసించు అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును.

హైదరాబాదు, సికింద్రాబాదు నగరవాసులకుతప్ప మెట్రిక్యులేషన్ అయిన అభ్యర్థులకు వారి యిష్టంతవరకు ఉచిత వసతి సౌకర్యములు ఏర్పాటు చేయబడును.

అన్ని వివరములతోను దరఖాస్తులు ఈ క్రింది చిరునామాకు 31—8—65 లోపున పంపవలెను.

అసిస్టెంటు డైరెక్టరు (ట్రయినింగ్), డిస్ట్రిక్టు లెవల్ ట్రయినింగు సెంటరు, ముషీరాబాదు, హైదరాబాదు—20.

హైదరాబాద్ 18—8—65.

(సం) అల్లాయార్ ఖాన్,
అడిషనల్ డైరెక్టరు (బాలల్)

మా బ్రాంచి ఆఫీసులను

* ఆలూరు (కర్నూలు జిల్లా) మరియు * పోలవరం (పశ్చిమ గోదావరి జిల్లా)

లయందు తేదీ 26 ఆగస్టు 1965 న

ప్రారంభించుచున్నామని ప్రకటించ మిక్కిలి సంతసించుచున్నాము.

అదిమొదలు ఇచ్చట అన్నిరకములైన బ్యాంకింగ్ వ్యాపారములు నడుపబడును.

కాబట్టి మా బ్రాంచి ఆఫీసుల సేవలను ఆదరములో అంగీకరించవలసినదిగా మిమ్ము కోరుచున్నాము.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇండియాలోని మిక్కిలి పెద్ద బ్యాంకు

హైదరాబాద్ సర్కిల్, హైదరాబాద్

ఆర్. శే శల్వార్,
కార్యదర్శి & ప్రెసిడెంట్.



మేస్ట్రో

ఉత్తమోత్తమమైనది. ప్రపంచంలోని వందలాది షార్టువేవు స్టేషన్లను పరిగ్రహించడానికి బై-క్యాప్ బ్యాండ్ స్ప్రెడింగ్ విధానం కలుగజేసే గరగర, గుసగుసల శబ్దాలు తొలగించి శబ్దగ్రహణాన్ని నిర్దుష్టపరచడానికి 'బ్యాండ్‌విడ్త్' కంట్రోల్. నవీనమైన శక్తి పునరుత్పత్తికి బై అంప్లీ ఏర్పాటు, అదునిక లో-లైన్ వాల్‌నట్ క్యాబినెట్ లోపలి విశేషాలు.

మోడల్ : B6CA37A/01 AC మెయిన్లు; 7 వోవర్ బ్యాండ్లు 6 వేవు బ్యాండులు/
వెల రు. 898/- ఎక్సైజ్ సుంకంతో సహా (ఇతర పన్నులు అదనం)

ట్రాన్సిస్టర్ ఏస్

మార్కెట్‌లో దానికదే సాటిలేని ట్రాన్సిస్టర్ రేడియో • 7 ట్రాన్సిస్టర్లు + 1 సూపర్ రెటిఫై 700 mw పాజిటివ్‌కు • 2 డయోడులు • 4 వేవు బ్యాండులు ఆశ్చర్యకరంగా స్వచ్ఛమైన శబ్దగ్రహణానికి లోపల నిర్మింపబడినన ఏరియల్స్. లోను సమృద్ధికి, నవీనమైన రంగస్థల వైభవమిచ్చుటకు ప్రక్కల నిర్మింపబడిన 2 మాచింగ్ లోడ్‌స్పీకర్లు.

మోడల్ : B5CA49T -9 వోల్టుల బ్యాటరీ
వెల రు. 665/- ఎక్సైజ్ సుంకంతో సహా (ఇతర పన్నులు అదనము)

రెండు గొప్ప ఫిలిప్స్ మోడల్స్ విలాసానికి...మన్నికకు. తయారుచేయబడినది

మీరు మీ ఫిలిప్స్ డీలరును నమ్మవచ్చును

తరతరాల లోపైన్ ఫిలిప్స్ రేడియోలో మీ అవసరానికి తగిన మోడలు కొనుక్కోవడానికి మీ ఫిలిప్స్ డీలరును సంప్రదించండి. అనుమతిపొందిన ప్రతి ఫిలిప్స్ డీలర్లవద్ద ఫ్యాక్టరీలో శిక్షణపొందిన ఇంజనీర్లు ఉంటారు. అసలైన ఫిలిప్స్ విడిభాగాలు దొరుకుతాయి.

PHILIPS

ఫిలిప్స్ రేడియో అని అడగండి

అధికారంపొందిన ఫిలిప్స్ రేడియో డీలర్లు:

చంద్రమోహన్ & కంపెనీ, ట్రంక్ రోడ్, కడప.
సిటీ ఎంపోరియమ్, స్టేషన్ రోడ్, నెల్లూరు.
విజయ & కంపెనీ, మెయిన్ రోడ్, గుంటూరు.
వాసవి జనరల్ స్టోర్స్, తిమ్మన్‌చర్ల పోస్టు, గుంతకల్.
కె.యస్. కోసగి & సన్స్, బాంబజార్, కర్నూలు.
నేషనల్ సౌండ్ & ఎన్‌జినీరింగ్ వర్క్స్ మెయిన్ రోడ్, కాకినాడ.
సినీ ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్, రేడియో సేల్స్ అండ్ సర్వీస్ మదనపల్లి.
సాయినాథన్ & కంపెనీ, ట్రంక్ రోడ్, నెల్లూరు.
వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్, విశాఖపట్నం.
మోడరన్ ఆటో స్టోర్స్, కాన్వెంట్ సెంటర్, విజయవాడ.
సిటీ ఎంపోరియమ్, రాష్ట్రపతి రోడ్, తణుకు.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ బ॥ చతుర్దశి 1965 సం. ఆగస్టు 25 బుధవారం బ.ధి॥ చతుర్దశి. తె. 2—59; పుష్యమి: వ. 10—24; వర్జ్యం రా. 10—16 మొదలు 11—45 వరకు.

1965 సం. ఆగస్టు 26 గురువారం గురు॥ అమావాస్య: రా. 12—25; ఆశ్లేష: ఉ. 8—30 వర్జ్యం: రా. 7—44 మొదలు 9—13 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
హరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ బ॥ చతుర్దశి
బుధవారం

అనుచితము

—:o:—

విద్యుచ్ఛక్తి, వాటర్ వర్క్సు, పి. డబ్లు. డి, వర్కుషాపు కార్మికులు సమ్మె చేస్తామని నోటీసు ఇచ్చారు. కార్మికులు అంటే కార్మికుల తాలూకు సంఘాలు. ఈ సమ్మెలు వారు ఆగస్టు 10 తర్వాత ఎప్పుడైనా ప్రారంభించగలమని తెలియజేశారు. ఆ తర్వాత సామరస్యం కోసం మంతనాలు సడిచాయి. విఫలమైనాయి.

ఇప్పుడు ఈ సమ్మెను నడిపిందానికి సంకల్పించినవారు 27 వ తారీఖునుంచి దాన్ని ప్రారంభించాలని అనుకొంటున్నట్లు తెలుస్తున్నది. ఈ "నాయకుల" నిర్ణయం ఏమైనా ప్రభుత్వం మాత్రం ఆ సమ్మెను నిషేధించింది. ఇందుకు అనేక కారణాలు వున్నాయి. మొదటిది, ప్రధానమైనది – ఈ సమ్మె అనుచితం. దేశంలో పరిస్థితులు ఎట్లా ఉన్నాయి? ఈ కార్మిక నాయకుల" ఆలోచనలు ఎట్లా ఉన్నాయి? ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న పరిస్థితులలో సమ్మెను ప్రారంభించడమంటే, ఎవరు ప్రారంభించినా సరే – పరిస్థితులను గుర్తించి వ్యవహరించడం గాని అవుతుందా? ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నట్లు శత్రువుకు సహాయం చేసినట్లు అవుతుంది. పైగా ప్రభుత్వం కార్మికుల పట్ల అనాదరణగా ఏమన్నా వ్యవహరిస్తున్నదా? పి డబ్లు డి. లోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న "వర్క్‌చార్జ్‌డ్" కార్మికులకు 1964 సెప్టెంబరునుంచే అమలులోకి వచ్చే విధంగా కొన్ని సదుపాయాలు సమకూర్చింది. కరువుభత్యాలను పెంచుతూ వచ్చింది. తాత్కాలిక సిబ్బంది విషయంలో కూడా ఏరకమైన ప్రాలుమాలికను చూపటం లేదు. దీర్ఘకాలం పని చేసిన వారి ఉద్యోగాలకు ఒక విధమైన హామీ కలిగించాలని ప్రభుత్వం భావిస్తోంది. 5 సంవత్సరాల పైబడి పని చేసినవారి ఉద్యోగాలు భద్రం చేయాలన్న నిర్ణయంకూడా జరిగింది

సంగతి సందర్భాలు ఇట్లా వుండగా ఇప్పుడు "కార్మిక సంఘాలు" సమ్మెకోసం ఎందుకు నిర్ణయించుకున్నట్లు? నిరుద్యోగం కూడా ఈ కార్మికులు వారం రోజులపాలు సమ్మె చేశారు అది జయప్రదం కాలేదు. ఇప్పుడు కమ్యూనిస్టు సంఘం, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లో ఒక వర్గము, సోషలిస్టు సభ ఈ సమ్మెను చేయించాలని నిర్ణయించకూడా జరిగింది

సంగతి సందర్భాలు ఇట్లా వుండగా ఇప్పుడు "కార్మిక సంఘాలు" సమ్మెకోసం ఎందుకు నిర్ణయించుకున్నట్లు? నిరుద్యోగం కూడా ఈ కార్మికులు వారం రోజులపాలు సమ్మె చేశారు అది జయప్రదం కాలేదు. ఇప్పుడు కమ్యూనిస్టు సంఘం, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లో ఒక వర్గము, సోషలిస్టు సభ ఈ సమ్మెను చేయించాలని నిర్ణయించకూడా జరిగింది

కార్మికులకు ఏవో మేలు చేకూర్చాలని, చేకూర్చగలమని ఈ సంఘాల నాయకుల ఉద్దేశం అయి వుంటుంది కార్మికుల తరఫున తాము కోరే కోరికలను తీర్చగలమనికూడా ఈ వివిధ సంస్థల నాయకులు భావిస్తూ వుండవచ్చు; ఆ కోర్కెలు కూడా వారి దృష్టిలో సబబైనవి కావచ్చు కానీ అంతిమాత్రంచేత ఈ సంకల్పించిన సమ్మె ప్రజాదృష్టిలో ఉచితమని మాత్రం అనిపించుకోదు.

కార్మికులు ఈ సంకల్పాన్ని విరమించి తమ కోరికలను సంప్రదింపులద్వారా సామరస్యంతో తీర్చుకోడానికి ప్రయత్నం చేయాలి. ప్రభుత్వంకూడా కార్మికులపట్ల విరసంగా ఏమీ లేదు. కార్మికులయందు సద్భావంతోనే ఉంది. రాష్ట్రంలో ప్రభుత్వం, కార్మికుల వర్గం మధ్య ఏర్పడివున్న ఈ సుస్థితి చెడిరానిది. దాన్ని భంగపరుద్దామని ఎవరు ప్రయత్నిస్తున్నారో వారు కార్మికుల శ్రేయాన్నిగాని; రాష్ట్రం శ్రేయస్సునుగాని కోరుతున్నారని అనలేము.

—:o:—

అమెరికా చే 10 లక్షల టన్నుల గోధుమల సప్లయి

న్యూఢిల్లీ, ఆగస్టు 23: అమెరికా 1965 అక్టోబర్—డిసెంబర్ మధ్య పదిలక్షల టన్నుల గోధుమలను భారత్‌కు సప్లయి చేస్తుందని ఆహార, వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చవాన్ నేడు రాజ్యసభలో తెలిపారు.

సమాజాభివృద్ధిశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎన్. మూర్తి శ్రీ సీతారామ్‌జైపురి ప్రశ్నకు సమాధానమిస్తూ, 1965 మే 15 నుంచి 1966 మార్చి 31 వరకు ఉత్తరప్రదేశ్‌లోని ఆరు జిల్లాలకు 9 వేల టన్నుల గోధుమ సప్లయికి భారత ప్రభుత్వం, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థల మధ్య ఒప్పందం కుదిరినదని చెప్పారు.

శ్రీ ఆర్. సింగ్ ప్రశ్నకు శ్రీ డి. ఆర్. చవాన్ సమాధానమిస్తూ, అమెరికానుంచి నౌకరు పంపబడిన 10,446 టన్నుల గోధుమలో 1304 టన్నులు పెడిపోయిన వని, వాటిలో 550 టన్నులు బొత్తిగా ప్రజలు తినడానికి ఉపయోగకరంగా లేవని, అందుచేత పశుగ్రాసంకింద దానిని ఉపయోగిస్తారని చెప్పారు.

—:o:—

వేరుశనగనూనె రవాణాపై గుజరాత్ ప్రభుత్వం నిషేధం

అహమ్మదాబాద్, ఆగస్టు 23: రాష్ట్రం నుంచి వెలుపలికి వేరుశనగనూనె రవాణాను నిషేధిస్తూ గుజరాత్ ప్రభుత్వం ఒక ప్రత్యేక గెజెట్ ప్రకటన జారీ చేసింది.

22 నుంచే వేరుశనగనూనె రాష్ట్రంనుంచి బయటికి పోరాదనే, ఉత్తర్వు అమలు అవుతుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం అనుమతిరీసుకున్నది. ఈ నిషేధాజ్ఞ వేరుశనగనూనె సంబంధమైన యావత్ రిఫైన్డ్ నూనె మున్నగువాటికి కూడా వర్తిస్తుంది.

ప్రజాస్వామ్యము: సమర్థమైన ప్రణాళికా పద్ధతి-1

[డా. మెహతా ప్రసిద్ధులు. ఆయన ఆర్థిక వేత్త. గణాంకశాస్త్రం వారి అభిమాన విషయం. 1964లో ఆ సారాంశాన్ని వరుసగా 'ఆంధ్రపత్రిక' పాఠకులకు అందజేస్తున్నాము.]

టోక్యోలో అంతర్జాతీయ చర్చా పరిషత్తు జరిగినప్పుడు డా. మెహతా ప్రజాస్వామ్యంలో ప్రణాళికా పద్ధతిగురించి ప్రసంగించారు. ఆ ఉపన్యాసాల సారాంశమును "పోరం అఫ్ ఫ్రీ ఎంటర్‌ప్రైజ్" వారు లఘు గ్రంథరూపములో ప్రకటించారు.

(ప్రజాస్వామ్యంలో ప్రణాళికా పద్ధతి)

ఆడంస్మిత్‌కు పూర్వం 'మార్కంటలిజం' అనే ఆర్థికపద్ధతి సాగుతూ ఉండేది. దాని మీద స్మిత్ ధ్వజం ఎత్తారు. పెట్టుబడిదారుల పద్ధతికి ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేశారు. సిద్ధాంతాన్ని కల్పన చేశారు. అప్పుడు, ఆ తర్వాత ఆర్థికశాస్త్రరంగంలో చాలా తర్జన భర్జనలు సడిచాయి. ఇప్పుడుకూడా అటువంటి తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో బహు విషయములు ఇమిడివున్నాయి. బహు శక్తులు పనిచేస్తున్నాయి. ఇది ఆర్థిక సంబంధమైన అభివృద్ధికి ఇస్తే దోహదాన్ని ఇవ్వగలవు; లేదా నాశనమూ చేయగలవు. అంతటి శక్తివంతంగా ఉన్నాయి. అడంస్మిత్ అనంతరం ఇట్టి పరిస్థితి ఇప్పుడే ఏర్పడింది. అట్టి వివాదం ఇప్పుడే తటస్థమైంది. ఈవివాదంలో ప్రపంచ జనాభాలో నాల్గింట మూడు వంతుల భవిష్యత్తు, అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధిచెందడానికి ప్రయత్నిస్తున్న 105 రాజ్యాల అభివృద్ధి వ్యవహారం ఇమిడి ఉంది. ఇందులో ప్రధాన విషయం ఇది. ప్రజాస్వామ్య ధర్మం పరిహద్దులలోపల ఆర్థిక అభివృద్ధిని త్వరితగతిని సాధించడం సాధ్యమా? ఆ అభివృద్ధికి ప్రోద్బలం చేకూర్చడం, దానిని రక్షించి, పోషించుకోవడం కుదిరివస్తుందా? ఇది ప్రధానం కావడానికి కారణాలు ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో కొన్ని ముఖ్య విశేషాలు ఉన్నాయి. ఒకటి వ్యక్తి స్వేచ్ఛ. రెండవది రాజ్యాంగ ధర్మవిహితమైన ఏలుబడి. మూడు స్వతంత్రంగా, స్వేచ్ఛతో ఎన్నుకోబడిన ప్రభుత్వము. ఈ ప్రధాన లక్ష్యాలను పేగి అన్నది లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యపు పరిధులో ఏ విధమైన ఆర్థిక సంబంధమైన అభివృద్ధిని సాధించడం సాధ్యం అవుతుందా?

త్వరితగతిని ఆర్థిక అభివృద్ధిని సాధిద్దామనుకున్నప్పుడు, దానికి రాజకీయమైన ప్రజాస్వామ్యానికి మధ్య పరస్పర సహకారం కొంత ఉంటుంది. కొంత సంఘర్షణకూడా ఉంటుంది. ఈ పరస్పర, సహకారాలు ఎచ్చట సాధ్యమో సంఘర్షణలు ఎక్కడ తటస్థం అవుతూ ఉంటాయో ముందు పరిశీలన చేయవలసి ఉంటుంది. వ్యక్తి స్వేచ్ఛ లేక రాజకీయ ప్రజాస్వామ్యం ఆట్టేకాలం నిల్వ లేదు. రాజకీయమైన పరిస్థితి స్థిమితం లేకపోతే, ప్రజాస్వామ్యం దెబ్బతింటుంది. ఆ కారణంచేత ఆర్థిక అభివృద్ధి వ్యవహారానికి, రాజకీయ ప్రజాస్వామ్యానికి ఉన్న సంబంధ బాంధవ్యాలను జాగ్రత్తగా పరిశీలన చేయడం అవసరం. అట్లా పరిశీలన చేసినప్పుడుగాని, మేము చేసే మాచలకు చరితార్థత నమకూడిరాలేదు. చేయని పక్షములో మేము చెప్పేది పట్ట "పూక దంపుడు" చర్చక్రింద తయారైపోతుంది. ప్రపంచంలో ప్రవర్తిల్లుతున్న పరిస్థితితో దానికి సంబంధం లేకుండా పోతుంది.

ఈ చర్చలో మొట్ట మొదటిగా గుర్తించవలసిన విషయం ఒకటివుంది. కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన బడుగుదేశాలు చాలా ఉన్నాయి. లందులో అధికభాగం దేశాలకు ప్రజాస్వామ్య సంప్రదాయపు గంధమే ఆట్టే లేదు. ఇది పెద్దగా పట్టించుకోవలసిన విషయం కానవసరములేదు. అయితే ఇక్కడ ముఖ్యముగా పట్టించుకోవలసిన విషయం ఒకటి ఉన్నది. ఈ రాజ్యాలు ఆ ప్రజాస్వామ్య ధర్మ సంబంధమైన సంప్రదాయాలను నిర్మించుకొనడానికి ఎట్టి గట్టి ప్రయత్నాన్ని చేయడం లేదు. ఆఫ్రికా రాజ్యాలు ఉన్నాయంటే, వానికి "స్వాతంత్ర్యం" అంటే, జాతీయ స్వాతంత్ర్యమనే అర్థంకాని, వ్యక్తి స్వాతంత్ర్యం అర్థంకాదు. ఆరీతిగా ఇప్పుడు అభివృద్ధిచెందుతున్న దేశాలలో చాలా దేశాలు సంకటత్వంనుంచి బయటపడ్డాయి. వారిలో అభివృద్ధి సాధన విషయంలో తొందర అధికమైంది. తొందరపడుతున్నాయి. పతితం బండి పట్టాలు తప్పినట్లు, ఆయా అభివృద్ధి కృషి కూడా తరచు గాడితప్పుతున్నది. ఇక్కడ ప్రజాస్వామ్యాన్ని గురించి బహు వినాదాలు విన్పిస్తున్నాయి. బహు రకాల ముద్రలతో ప్రజాస్వామ్యం విచిత్రమైన కన్పిస్తున్నది. "ప్రాపిదిక ప్రజాస్వామ్యం" (పాకిస్తాన్). "సారాధ్య ప్రజాస్వామ్యం" (ఇండోనీషియా), "సైనిక ప్రజాస్వామ్యం (బర్మా), ఇట్లా కానిశ ప్రజాస్వామ్యాలలో ప్రజాస్వామ్యం అన్న మాత్రమే కన్పించదు.

ఈ సందర్భంలో ఇంకో వాదం విన్పిస్తున్నది. దీనికి అంతర్జాతీయమైన ప్రశస్తి, ప్రచారంకూడా ఉంది. అది ఇది; ప్రపంచంలో చాలా ప్రాంతాలలో రాజకీయ ప్రజాస్వామ్య ధర్మం విఫలం అవుతున్నదంటే, అందుకు ఆ దేశాలు త్వరితగతిని ఆర్థికమైన అభివృద్ధి సాధించలేకపోవడం ఉండటమేనని. అటువంటి అభివృద్ధినే గనుక త్వరితగతిని ఆయా బడుగు దేశాల ప్రభుత్వాలు సాధించగలిగి ఉంటే, ఇప్పుడు ఆ దేశాలలో రాజకీయము, ఆర్థికము అయిన ఆ వ్యవస్థను తెచ్చిపెడుతున్న భాష సంబంధమైన జాతి సంబంధమైన, గణ (ట్రైబిక్) సంబంధమైన తగాదాలు చాలావరకు క్రమంగా, ఇంకోకంటికి తెలియని విధంగా ఆ అభివృద్ధి కృషి అడుగున పడి మసిపోయి ఉండేవి—అని. అప్పుడు ఆ దేశాల అభివృద్ధి ప్రభుత్వాలు రాజ్యాంగ ధర్మంపట్ల ప్రజలయందు విశ్వాసాన్ని సాధించగలిగేవి అనీ ఆ ప్రభుత్వాలన్నీ ఆ ప్రజలలో విశ్వాసము, మర్యాద ఏర్పడడానికి అవకాశం కుదిరివచ్చేదనికూడా ఈ వాదం చేస్తున్న వారు అంటున్నారు.

వారు ఇంకా ఇట్లా అంటున్నారు: 'ఆర్థికమైన అభివృద్ధిని సాధించడంలో తమ ప్రభుత్వము విసుగ్గుమై ఉన్నాయన్న విశ్వాసం ప్రజలలో కుదరాలి. ఇక్కడ ఇంకో విషయం కూడా ఉంది. ఆ దేశాలలో పాతుకుని ఉన్నదిగా కొన్ని శక్తులు పాతుకుని ఉన్నాయి. అందు పూర్వాపరాపరాయణమైనవి. అవి ధనికవర్గ సంబంధమైనవి కావచ్చు. మార్పును వాంఛించనివి కావచ్చు. ఈ శక్తులు ఆర్థిక సంబంధమైన అభివృద్ధికి అడ్డం తగులుతూ ఉంటాయి. ఆ శక్తులు ఆర్థిక సంబంధమైన యోజనకు ప్రతిబంధకంకాకుండా ఆ ప్రభుత్వాలు చూచుకోవాలి. సరే, చూచుకున్నాయి. అది చాలదు. ఆర్థిక సంబంధమైన అభివృద్ధిలో ఆయా దేశాలలో వస్తూత్పత్తి అధికం అవుతుంది. దానిని సమంగా పంపిణీ పెట్టాలి. పంపిణీ వ్యవహారంలో సమాపత్య ప్రాతిపదికను కుదర్చాలి. ప్రతి సమాజంలోను బహు పొరలు ఉంటాయి. పొర పొరకు ప్రజ ఉంటుంది. ఈ ప్రజలలో ఎవరికి ఇక్కడ అన్యాయం జరుగుతున్నదని అనిపించకూడదు. సమానంగా చూడబడుతున్నాయన్న భావ ప్రతీతి కలగాలి. ఇది ఎట్లా సాధ్యం అవుతుంది? ఈ సాగుతున్న అభివృద్ధినాయక మహోక్రియలో ఆ జనంలో భాగస్వాములమన్న అభిప్రాయాన్ని పుష్టిం చలి. ఇంత జరిగినప్పుడు ఆ ప్రభుత్వాలలో ఆ ప్రజలకు విశ్వాసం, ఆ ప్రభుత్వాల విజాయితీలో నమ్మకం కల్గుతాయి. అప్పుడు శాంతిని, ధర్మాన్ని నెలకొల్పడం, రక్షించడం సాధ్యం అవుతుంది"—ఇట్లా ఈ వాదులు వాదిస్తున్నారు.

ఈ వాదంలో ప్రధానమైన అంశం ఇది. బడుగు దేశాలలో రాజకీయ సుస్థిరతకు రాజకీయ ప్రజాస్వామ్యపు మనుగడకు రెంటికీ సత్వర ఆర్థికాభ్యుదయ సాధనం ఒక్కటే ముఖ్యం. జాన్.పి. లూనిస్ "క్వైట్ – క్రైసిస్ ఇన్—ఇండియా" అనే గ్రంథంలో ఈ విషయాన్ని చక్కగా వాదించారు. ఆయన అందులో ఒకచోట ఇట్లా వ్రాశారు: "భారత దేశం నాయకులు ఈ ఆర్థికాభివృద్ధి వ్యవహారాన్నిగూర్చి, రాజ్యాంగ ధర్మ వ్యవహారాలను గూర్చి ఇట్లా చెబుతున్నారు. దేశంలో రాజ్యాంగ ధర్మ సంబంధమైన ఏర్పాట్లు బ్రతికిబట్టకట్టి సుస్థిరంగా నిల్చి ఉండాలంటే, అందుకు సాలుకు 3—4 శాతం అభివృద్ధి రేటు చొప్పున తలసరి ఆదాయం పెరిగేట్లు చూడాలి. లేకపోతే రాజ్యాంగ ధర్మ ప్రక్రియాకలాపం అంతా దెబ్బతిని పోతుంది. వారి ఈ వాదాన్ని కాదనవలసిన కారణం నాకు కన్పించడం లేదు. ఇప్పుడు ఈ చెప్పిన విషయంలోని గణాంక సంబంధమైన రహస్యం గ్రామీణ ప్రజకుగాని, పట్టణ ప్రజా సీకానికిగాని అర్థం అయిందని, అవుతుందని కాని అనను. వారికి ఇందుకు సంబంధించిన ఎరుకయే ఉండకపోవచ్చు. కాని ఆ అంకెలలో ఉన్న అర్థం ఉత్పత్తిలో విద్యమానం అవుతుంది. ప్రజలకు మమ్మట్టగా ఆహారము, మమ్మట్ట వస్త్రము, మమ్మట్ట సౌకర్యము అనుభవానికి రావాలి. పెరిగిన వస్తూత్పత్తి, కల్పించబడిన సౌకర్యములు వీనిని ప్రజలయొక్క అనుభవానికి తెస్తాయి. ఇంకా ఇతర రకాల సౌకర్యాలు కూడా ఉన్నాయి. అవికూడా జనానుభవానికి రావాలి. ఇంతటి అభివృద్ధిని దేశం సాధించగలిగితే, అప్పుడు ఆ దేశం రాజ్యాంగవిహిత ధర్మ ప్రక్రియకలాపాన్ని పదిలిపెట్టుకుండనే, అధిక ఆర్థికాభివృద్ధికి, సత్వరాభి ఆర్థికాభ్యుదయానికి అన్వేషణ, కృషి కొనసాగిస్తుంది."

చర్చలద్వారా సమ్మె పరిష్కారం: ప్రభుత్వానికి కార్మికుల విజ్ఞప్తి

ప్రస్తుత పరిస్థితులలో సమ్మె దేశానికి హానికరమని రాష్ట్రప్రభుత్వం హెచ్చరిక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24: తాము ఈనెల 27 న తలపెట్టిన సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం దేశరక్షణ నిబంధనలను వర్తింపజేయడం, కార్మిక సంఘాల కార్యకలాపాలకు, యీ నిబంధనలను వర్తింపజేయరాదని లోక్‌సభలో దేశీయాంగమంత్రి చేసిన ప్రకటనకు విరుద్ధమని, సమ్మెను నిషేధించినప్పటికీ కార్మికులు అన్నిత్యాగాలకు సిద్ధంగావున్నారనీ, ఇప్పటికైనా సంప్రదింపులద్వారా పరిష్కారానికివచ్చి సమ్మెను విరామించ వలసిందనీ సమ్మె నోటీసు ఇచ్చిన విద్యుచ్ఛక్తిశాఖ, హైదరాబాదు వాటర్‌వర్క్స్, పి. డబ్ల్యు. డి. వర్క్‌షాప్స్ పనివారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదు విద్యుచ్ఛక్తి పనివారల సంఘం, ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి పనివారల సంఘం, హైదరాబాదు వాటర్‌వర్క్స్ యూనియన్, పి. డబ్ల్యు. డి. వర్క్‌షాప్స్ మజ్దూర్ యూనియన్, వరంగల్ డివిజన్ విద్యుత్ పనివారలకు ప్రాతినిధ్యం వహించే సమ్మె నిర్వహణ సంఘం నిన్న, మొన్న ఇక్కడ శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్ అధ్యక్షతను సమావేశమై, దేశరక్షణ నిబంధనల క్రింద సమ్మెను నిషేధిస్తూ, ప్రభుత్వం చేసిన ప్రకటనను పరిశీలించి, పై ప్రకటన చేశారు.

ఈ ప్రకటనలో యింకా ఇలా పేర్కొన్నారు:

"పనివారల సంఘాలు పారిశ్రామిక వివాద చట్టం ప్రకారం అవసరమైన లాంఛనాలన్నింటినీ పూర్తిచేసిన అనంతరం, ఈ సమ్మెకు వ్యతిరేకంగా దేశరక్షణ నిబంధనల ఆయుధాన్ని ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం విచారకరం.

ఈవిధంగా యీ నిబంధనలను ప్రయోగించడం, కార్మిక సంఘాలకు యీ నిబంధనలను వర్తింపచేయమని లోక్‌సభలో దేశీయాంగమంత్రి చేసిన ప్రకటనకు విరుద్ధం. అయితే, అణచివేసే చర్యలను ప్రభుత్వం తీసికొన్నప్పటికీ, కార్మికులు తమ కోర్కెల సాధనకు అవసరమైన సమస్త త్యాగాలూ చేయడానికి సిద్ధంగా వున్నారు. కార్మికుల కోర్కెలలో ఒక్కదానినయినా ప్రభుత్వం లంగీకరించనూలేదు, వివాదాన్ని మధ్యవర్తిత్వానికిగాని, పరిష్కర్తృత్వానికిగాని నివేదించనూలేదు. ఈవిధంగా సమ్మెను కార్మికులపై ప్రభుత్వమే రుద్దింది. ఇప్పటికైనా సంప్రదింపులద్వారా పరిష్కారానికి వచ్చి సమ్మెను నివారించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

"ఈ పోరాటంలో కార్మికులపట్ల సానుభూతి చూపవలసినదిగా రాష్ట్రప్రజలను కోరుతున్నాము."

ప్రభుత్వ ప్రకటన

విద్యుచ్ఛక్తి వాటర్‌వర్క్సు, పి.డబ్ల్యు.డి. వర్క్‌షాపుకార్మికులకుసంబంధించిన సంఘాలు సమ్మెనోటీసుయివ్వటంప్రస్తుత పరిస్థితులలో జాతీయ శ్రేయస్సుకే భంగకరమనీ, ఉత్పత్తులకు పరోక్షంగా సహాయం చేయటమే కాగలదని రాష్ట్ర ప్రభుత్వం మొన్నరాత్రి ఒక ప్రకటనలో హెచ్చరించింది.

కార్మికుల దృష్టిలో వారి కోరిక లెంత న్యాయమైనవైనా ప్రస్తుత అనాంతర పరిస్థితిలో సమ్మె చేయబోరని విశ్వాసాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఒక వేళ సమ్మె జరిగితే ప్రధాన పర్యవసాన నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలనూ ప్రభుత్వం తీసుకుంటుందనీ, విధినిర్వహణ కంటేపెట్టుకుని ఉన్న విధేయ కార్మికులకు అన్ని విధాలైన రక్షణా కల్గిస్తుందని ప్రభుత్వం ఈ ప్రకటనలో హామీ యిచ్చింది.

ప్రభుత్వ ప్రకటనలో యింకా యిలా వివరించారు. పై సంస్థలలో కార్మికులకు చెందిన సంఘాలు 10—8—65 తరువాత ఏరోజైనా కార్మికులకు సమ్మె పిలుపుయివ్వగలమని తమ నోటీసులో విశదం చేశాయి."

"హైదరాబాదు వాటర్‌వర్క్స్ విద్యుచ్ఛక్తి కార్మికుల విషయంలో, సమ్మె జరుగకుండా చూడటానికిరాజీమార్గాన చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి"

"కార్మికుల పరిస్థితులు మెరుగు పరచటానికి, రాష్ట్రంలోని పరిస్థితులను అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పీలైనంత మేరకు అన్ని చర్యలూ తీసుకుంది. పి. డబ్ల్యు. డి లోని అన్ని శాఖలలో పని చేస్తున్న వర్క్‌చార్జ్‌డ్ కార్మికులందరి విషయంలోనూ 1—9—64 నుండి కరువు బత్తెంలో 80 శాతం జీతంలో కలిపేందుకు 1964 అక్టోబరులో ఉత్తర్వు చేసింది. అంతేకాక 1.9.64 నుండి ఈ కార్మికులకు రు. 5 కరువుభత్యాన్ని పెంచింది. ఆ తరువాత 1964 నవంబరులో ఈ కరువు భత్యాన్ని 1—10—64 నుండి మరో మూడు రూపాయలు పెంచుతూ ఉత్తర్వు చేసింది.

పి. డబ్ల్యు. డి. లోని లాత్కాలిక సిబ్బంది తరగతిలోకి వచ్చే కార్మికుల విషయంలో కూడ 1—9—64, 1—10—64 నుండి అమలులోకి వచ్చేట్లు కరువుభత్యాన్ని అయిదు రూపాయలు, మూడు రూపాయలు పెంచింది. ఆ పెరుగుదల మేరకు వారి దైనిక కూలీని దామాషా ప్రకారం పెంచటం జరిగింది. వర్క్‌చార్జ్‌డ్ కార్మికులకు కరువు బత్తెం విధానం చేయబడిన వేతనాల స్కేళ్ళు అమల పరుస్తూ ప్రభుత్వం యిటీవలే ఉత్తర్వు చేసింది. పి. డబ్ల్యు. డి. క్రింద గల అన్ని శాఖలలోను రాష్ట్రీయం చేయబడిన వర్క్‌చార్జ్‌డ్ సిబ్బంది కార్మికులందరికీపురోవు అంచెవ్వు సౌకర్యాలు మంజూరుచేయటం జరిగింది.

ఈ విధంగా వర్క్‌చార్జ్‌డ్ కార్మికుల జీవన పరిస్థితులు మెరుగు చేయడానికి ప్రభుత్వం చేయగలదంతా చేస్తున్నది. ఇకముందు కూడా పీలైనంతమేరకు చేస్తూనే ఉంటుంది. అంతేకాక 1965 ఏప్రిల్‌లో నియుక్తమైన ఏకసభ్య వేతన సంఘానికి వర్క్‌చార్జ్‌డ్ కార్మికుల ప్రస్తుత వేతన వ్యవస్థను గురించి పరిశీలించే పనిని కూడా అప్పగించటం జరిగింది. ఈ వేతన సంఘం అన్ని విషయాలూ పరిశీలించి తగు సిఫార్సులు చేయగలదనటంలో అనుమానం లేదు.

"కార్మిక సంఘాలు సదీర్ఘమైన కోర్కెల జాబితాను అందజేశాయి. కార్మికుల పరిస్థితులు మెరుగు పరచటానికి ఇదివరకే వివిధ విధాలైన సహాయం మంజూరు చేసి ఉండటం దృష్టిలో కార్మికుల కోరికలన్నిటినీ అంగీకరించటం సాధ్యం కాకపోవచ్చు. రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న [illegible] ఛార్జ్డ్

(మిగతా 6 వ పేజీలో)

ఆహారపరిస్థితిపై చర్చకు లోక్‌సభలో అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 23: దేశంలో నానాటికి విషమిస్తున్న ఆహార పరిస్థితిపై చర్చకు అవకాశమివ్వవలసిందిగా ప్రతిపక్ష సభ్యులు నేడు లోక్‌సభలో కోరారు.

ఆహారపరిస్థితిపై శ్రీ యస్.యస్.బెనర్జీ ప్రవేశ పెట్టిన వాయిదా తీర్మానాన్ని సభ ఎతి అంతకు పూర్వం త్రోసి పుచ్చారు.

ఈ తీర్మానాన్ని శ్రీ పధుమాయి, శ్రీ కె. కె. వారియర్ కూడా సమర్థించారు.

దేశంలో కొన్ని ప్రాంతాలలో ఆహారం కొరత, క్షామ పరిస్థితులు, అధిక ధరల కారణంగా అన్నార్తులైన ప్రజలపై కాల్పులు జరపడానికి పూనుకోవడంను ప్రభుత్వాన్ని అభిశంసించాలని తాను కోరుతున్నందున వాయిదా తీర్మానాన్ని అమలు జరిపించ వలసిందనీ, ప్రభుత్వం తిరిగి ప్రజలపై కాల్పులు జరిపే అవకాశం ఉన్నదనీ, ఆయన అన్నారు.

దేశంలో ఆహార పరిస్థితి పట్ల సభ్యుల ఆందోళనను తాను అవగాహన చేసుకో గలనని, దానిపై చర్చకు కొంత సమయం కేటాయించే విషయం యోచిస్తున్నానని సభాపతి అన్నారు. శ్రీ బెనర్జీ ప్రభుత్వాన్ని అభిశంసించాలనుకొంటే అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంలో అలా చేయవచ్చునని ఆయన అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. డి. మాలవీయ కూడా ఆహార పరిస్థితిపై సభ చర్చించాలని కోరారు.

—:o:—

మలేసియా ప్రభుత్వ మంత్రి రాజీనామా

సమాఖ్యలో నూతన పరిణామం

కౌలాలంపూర్, ఆగస్టు 22: మలేసియా ప్రభుత్వంలో సభావ్యవహారాలు, పారిశ్రామిక శాఖలు నిర్వహిస్తున్న మంత్రి శ్రీ డాటో డొనాల్డ్ స్టీఫెన్స్ తమపదవికి రాజీనామా యిచ్చారు.

మలేసియామండి సింగపూరు విడిపోవటంతోబాటు లూ పరిణామంకూడ సమాఖ్య ప్రధాని శ్రీ టుంకూ అబ్దుల్ రెహమాన్‌కు జటిలసమస్య అయింది.

సింగపూరు సమాఖ్యలోనుండి విడిపోవటం గురించి బోర్నియో రాష్ట్రాల ప్రజలకు తెలియజెప్పేందుకు టుంకు అబ్దుల్ రెహమాన్ రాష్ట్రాలలో పర్యటిస్తున్నారు.

సభా రాజధానిలో యీ యిరువురు కలసి గోల్ఫ్ ఆడిన పిమ్మట శ్రీ స్టీఫెన్స్ తమ రాజీనామాపత్రాన్ని టుంకూకు అందజేశారు.

ఈ సమాఖ్యలో సభా చేరకముందు శ్రీ స్టీఫెన్స్ ఆరాష్ట్రానికిముఖ్యమంత్రిగావున్నారు.

మలేసియామండి సింగపూరు విడిపోవటం పట్ల శ్రీ స్టీఫెన్స్ ఆమితంగా ఆశాభంగం పొందారు. అప్పటినుండి సభా సమాఖ్యలో చేరేటప్పుడు చేసుకొన్న ఒప్పందం గురించి పునరాలోచించాలని ఆయన కోరుతున్నారు.

—:o:—

న్యూఢిల్లీ, ఆగస్టు 23: ఉత్తరప్రదేశ్ కాంగ్రెసులో మంత్రివర్గీయుల ప్రముఖులలో ఒకరైన శ్రీ బనార్సిదాస్, ప్రదేశ్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. భగుణ నిన్న కాంగ్రెసు అధ్యక్షుని విడివిడిగా కలుసుకొని రాష్ట్రంలో జరుగనున్న సంస్థ ఎన్నికల గురించి చర్చలు జరిపారు.

* * దినఫలం * *

మాతన వ్యవహారాలకు: ఆగస్టు 25 బుధవారం ఉదయం గం. 7—44 వరకు తిథి మంచిది. తరువాత మధ్యదికాదు. మధ్యాహ్నం గం. 11—30 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 26 గురువారం మంచిదికాదు. ప్రయాణాలకు: ఆగస్టు 25 బుధవారం ఉదయం గం. 7—44 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. మధ్యాహ్నం గం. 11—30 వరకు నక్షత్రం మంచిది (మాతంగయోగం మంచిది) తరువాత మంచిదికాదు.

4 వ ప్రణాళికలో

గ్రామాల విద్యుదీకరణకు రు. 200 కోట్లు కేటాయింపు

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 24

నాలుగవ ప్రణాళికలో రు. 200 కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్రంలో రెండువేల గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలని తలపెట్టినట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం విద్యుద్దీకరణ చేయబడిన గ్రామాల అవసరాల నిమిత్తం వర్తమాన సంవత్సరంలో రు. 125 లక్షలరు అదనంగా కేటాయించినట్లు కూడా ఆయన వెల్లడించారు.

"మెదక్ జిల్లాలోని సదాశివపేటలో మొన్న వ్యవహరిస్తే, భారత దేశానికి ఆహారధాన్యాల అరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ కొరత అనేది ఉండదు." ముఖ్యమంత్రి పై విషయాలు తెలిపారు.

జాతీయ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని తమ విధులను నిర్వర్తించవలసినదిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, ఇందువల్ల దురాక్రమణదారులను గెంటివేయడంలో ప్రభుత్వానికి బలం చేకూరగలదన్నారు.

ఆహారకొరత కృత్రిమమైనదే

ఆహార పరిస్థితిని ప్రస్తావించి ముఖ్యమంత్రి యిలా అన్నారు. "నేటి ఆహారధాన్యాల కొరత వాస్తవమైనది కాదు. కృత్రిమమైనదే. రైతులు, వ్యాపారస్థులు వ్యక్తిగతలాభాలను కాక దేశ శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని అంచనాలు తయారై, మంజూరు అయిన మధ్యరకం, చిన్న నీటివనరులు పథకాలన్నిటినీ అమలు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

జహీరాబాద్‌లో చక్కెర ఫ్యాక్టరీని నెలకొల్పేందుకు తమ వాటా ధనాన్ని చెల్లించవలసిందిగా మెదక్ జిల్లా ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు సమాచార, కార్మిక శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

బహిరంగ సభకు ముందు మంత్రుల నిరువురినీ పూలగింపులో తీసుకు వెళ్లారు.

శాసన సభ్యుడు శ్రీ రాజనరసింహ బహిరంగసభలో ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ టి.వెంకటేశం ముఖ్యమంత్రికి సన్మాన పత్రం సమర్పించారు.

—:o:—

రు. 1200లు విలువగల వెండిసామానుస్వాధీనం

నేరస్థునికి 4 నెలల కఠినశిక్ష

విజయవాడ, ఆగస్టు 24 : కర్నూలుజిల్లా పాత దొంగ చెరుకూరి కృష్ణమూర్తికి విజయవాడ పట్టణ జ్యుడిషల్ సెకండు క్లాసు మేజస్ట్రేటు శ్రీ కె. ఎల్. సరయ్య 4 నెలల కఠిన శిక్ష విధించారు. 5 వ నెంబరు పోలీసు స్టేషన్ పరిశోధన సబ్ ఇన్స్పెక్టరు శ్రీ టి. సాంబిరెడ్డి తమ బృందంతో ఈ నేరస్థుని పట్టుకొని వాలుసు నేరాల బాబతు 1200 రూపాయలు విలువగల వెండి సామాను స్వాధీనం చేసుకున్నారు. అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. శరణ్, పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ ఇ.పి. విశ్వపతి ఈ దర్యాప్తును పర్యవేక్షించారు.

శత్రువులను తరిమికొట్టడంలో అడ్డంకులనుకూడ లెక్కపెట్టని మన సైనికులు.

జెమిని నౌక ప్రయోగం విజయం

హూస్టన్, ఆగస్టు 24 : అమెరికన్ రోదసీ నౌక జెమినీ-5 నేడు పూర్వకల్పితమైన రాకెట్‌కు 17 మైళ్ళు చేరువుగా కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది.

వాస్తవమైన రాకెట్‌తో పనిచేసే అక్టోబర్‌లో ప్రయోగింపబడే జెమిని—6 నౌక ప్రయోగానికి ముందు పరిశీలనాత్మకంగా రోదసీయాత్రీకులు ఈ నూతన ప్రయోగాన్ని నిర్వహించారు.

అమెరికన్ రోదసీ యాత్రీకులు తమ 8 రోజులయాత్రలో మూడవరోజున రెండు గంటలలో 40 వేలమైళ్లు ప్రయాణించి, ఈ పూర్వకల్పితమైన రాకెట్‌పు దూసుకు పోయారు.

భూమిమీద "కేంద్రంలో కంప్యూటర్" సంహాయంతో వారు నాలుగు రాకెట్లు ప్రేల్చి తమ ప్రయాణపు కక్ష్యను మార్చుకున్నారు.

ఈ ప్రయోగం సవ్యంగా జరిగినట్లు కూపర్, కానార్డ్‌లు పేర్కొన్నారు.

పాకిస్తాన్ వ్యూహం

(1వ పేజీ తరువాయి)

వ్వారని ఆయన తెలిపారు.

కచ్ ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ, మన దేశం యుద్ధంకన్నా, శాంతినే ఎక్కువగా కోరుతున్నదని శ్రీ శాస్త్రి అన్నారు. అణుశక్తి అభివృద్ధి పెద్దఎత్తున జరుగుతున్న ప్రస్తుత తరుణంలో సమస్యలను సంఘర్షణ లేకుండా పరిష్కరించుకునే అవకాశం ఉన్నట్లయితే దేశాలు యుద్ధానికి తలపడటం వివాకరమే కాగలదని ఆయన అన్నారు. అన్ని వ్యవహారాలా గౌరవప్రదంగా, శాంతియుతంగా పరిష్కరించుకొనటమే మంచిదని భావిస్తున్నామన్నారు.

కచ్‌లో పాకిస్తాన్ ఆక్రమించుకున్న భూభాగాలను ఖాళీ చేయించటం, యథాపూర్వస్థితిని పునరుద్ధరించటం జరిగిందని ప్రధాని చెప్పారు. సభలో చెప్పిన దాని మంచి వెనక్కు తగ్గటం గాని, కచ్‌పై ఇదివరలో గైకొన్న నిర్ణయానికి వ్యతిరేకమైనది చేయటం గాని జరగలేదన్నారు.

కచ్ బాడన ప్రాంత మంతటా భారత పోలీసుల గస్తీ జరుగుతుందని, మరాయ్—డింగ్ మార్గంపై పాక్ గస్తీ నిర్వాటు చేయ్ భాధితమైనదని ఆయన అన్నారు. "మన భూభాగమేదీ మనం వదులుకోవలదనే నేను భావిస్తున్నాను" అన్నారాయన. కంజర్‌కోట వెళ్లటానికి మరాయ్—డింగ్ మార్గాన్ని దాటే హక్కు భారత్‌కు ఉన్నదని, మన భూభాగంపై పాకిస్తాన్‌కు ఎట్టి అధికారమూ లేదనీ దీనివల్ల స్పష్టమవుతున్నదనీ ఆయన అన్నారు.

బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ పత్రికా విలేకరి శ్రీ భూపేష్‌గుప్తా చేసిన ఆరోపణను ప్రధాని తిరస్కరించారు. కచ్ ప్రతిపాదనలను గురించిన సంభాషణల సందర్భంలో ఈ వ్యవహారంపై నిర్ణయం ఢిల్లీలోనే జరుగుతుందని, దురాక్రమణ పూర్తిగా ఖాళీ చేయించ వలసి ఉంటుందని ఆయనతో చెప్పామన్నారు.

ట్రిబ్యునల్ గురించి ప్రస్తావిస్తూ కచ్ బాడన ప్రాంతంలో పాకిస్తాన్ హక్కులను భారత్ ఆమోదించదని ఒప్పందంలో స్పష్టంగా పేర్కొన బడిందని ఆయన చెప్పారు. పూర్వపు బొంబాయి రాష్ట్రంతో కచ్ రాష్ట్రం కలిసినప్పుడు వివాదపు ఏభిటో నిర్ణయించటమే ట్రిబ్యునల్ పని అని, యీ విషయం తేలితే మనకు పూర్తి సంతృప్తికరంగా వ్యవహారం పరిష్కారమైనట్లేనని ఆయన అన్నారు.

సరిహద్దు వివాదాలు సహజం

"ఒకే దేశం నుంచి, భారత్ పాకిస్తాన్‌లు ప్రత్యేక పరిస్థితుల్లో, ఏర్పడ్డాయి. ఉభయ దేశాల మధ్య సరిహద్దు వివాదాలుండటం సహజం. ఈ పరిస్థితుల్లో ప్రతి సరిహద్దు వివాదం సందర్భంలోనూ, భారత్ పాకిస్తాన్‌పై యుద్ధానికి సిద్ధం కావాలని ఎవరైనా సూచించ గలరా?" అని శ్రీ శాస్త్రి అన్నారు.

శ్రీ వాజపేయీ : అలా ఎవరూ సూచించలేదు.

శ్రీ శాస్త్రి : కనుక సరిహద్దు వివాదాలను సాధ్యమైనంతవరకూ, శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని చెబుతున్నాను.

"1959, 1960 సంవత్సరాలలో పార్లమెంటులో ప్రకటించిన ఒప్పందాలలో సూచించిన పద్ధతుల ప్రకారం, కచ్ వ్యవహారాన్ని శాంతియుతంగా పరిష్కరించాలని ప్రభుత్వం భావించింది. మనసార్వభౌమ్యాధికారానికి భంగం కలిగించే ఎట్టి సరతులూ మనం అంగీకరించలేదు. అయితే ఉభయ దేశాలూ ఒప్పందం విషయంలో కొంత రాజీ పడ్డాయి. ఒప్పందం సంచి భద్రపరు మెక్కు అగ్గిలే శ్రేష్ఠమైన దురభిప్రాయాలు కలుగవచ్చు" అన్నారాయన.

కాశ్మీర్‌లో జరుగుతున్న సంఘటనలపై సభ్యుల భావాలను కాదు అర్థం చేసుకొనగలమనీ, అయితే కచ్, కాశ్మీర్ సమస్యలను ఒక దానితో ఒకటి ముడి పెట్టరాదనీ శ్రీ శాస్త్రి అన్నారు.

కచ్ ఒప్పందాన్ని, తిరస్కరించటం గాని, రద్దు చేయటం గాని మంచిది కాదని శ్రీ శాస్త్రి అన్నారు. ఒప్పందాన్ని కుదుర్చుకొని, ఆ తర్వాత భారత్ వెనక్కు తగ్గిందని విదేశాలలో ప్రచారమైతే, దానివల్ల దేశపు మీద దుష్ప్రభావం పడవచ్చునన్నారు. ఇతర వివాదాలు ఏర్పడితే, వాటి విషయంలో కూడా విదేశాల అభిప్రాయాలు మనకు అనుకూలంగా ఉండకపోవచ్చునన్నారు. ఒంటరితనంగానూ, అంతర్జాతీయంగానూ కూడా కచ్ కాశ్మీర్ వివాదాలను విడివిడిగా ఉంచటమే భారత్‌కు మంచిదన్నారు.

ఒప్పందాన్ని విమర్శించటమూ, ఒప్పందంలో లోపాలను కనుగొనటమూ సాధ్యం కావచ్చునని, అయితే మొత్తం మీద ఒప్పందాన్ని సభ్యులెవ్వరూ, ఉభయ సభలలో చెప్పివస్తే వెనక్కి తీసివేయని అర్థ మవుతుందనీ, ఒప్పందంవల్ల దేశం నష్టపోయిందనీ, శ్రీ శాస్త్రి అన్నారు.

ఒప్పందాన్ని ప్రపంచంలో పెద్ద రాజ్యాలన్నీ హర్షించినవనీ, వాటి సహకారాలు, మద్దతులు పొగొట్టుకొనటం మంచిది కాదనీ, శ్రీ శాస్త్రి అన్నారు.

కడప రేడియో స్టేషన్ స్థాయి పెంపు

పరిశీలనలో ఉన్నట్లు ఇందిరాగాంధి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : ప్రస్తుతం రిలే స్టేషన్‌గాఉన్న కడపను కార్యక్రమాల నిర్వహణ కేంద్రంగా నాలుగవ ప్రణాళికాకాలంలో మార్చేవిషయం పరిశీలనలో ఉన్నదని నేడు లోక్‌సభలో సమాచారశాఖామంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి వెల్లడించారు.

శ్రీ టి. ఎం. దాస్ గుప్తా అడిగినప్రశ్నకు శ్రీమతిగాంధి లిఖిత పూర్వక సమాధానం యిస్తూ, అగర్తలాలో ట్రాన్స్‌మిటర్, రిసీవింగ్ కేంద్రాల భవన నిర్మాణం చురుకుగా సాగుతున్నదనీ, ఈ స్టేషనును 1966 మధ్య కాలంలో ప్రారంభించ వచ్చునని చెప్పారు.

"నియంతలకు పట్టిన దుర్గతి తప్పదు"

పాకిస్తాన్‌కు నేపాలీ పత్రికల హెచ్చరిక : బుద్ధి కలిగి ప్రవర్తించాలని హితవు

ఖాట్మండూ, ఆగస్టు 24 :

కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణను నిన్న రెండు నేపాలీ పత్రికలు నిశితంగా విమర్శించాయి. భారత్‌ను సాయుధ సంఘర్షణలోకి లాగవలదని, హిట్లర్, ముసోలినీల జీవితాల నుంచి గుణపాఠాలు నేర్చుకోవలసిందని "స్వతంత్ర సమాచార్", అనే పత్రిక పాకిస్తానును హెచ్చరించింది.

కాశ్మీర్ దురాక్రమణ విషయంలో తన చేయి జోక్యం లేదనే పాకిస్తాన్ కపట నాటకాన్ని ఈ పత్రిక విమర్శించి, సామ్రాజ్య దురహంకారులకు లోగడ పట్టిన దుర్గతి తనకు పట్టకుండా బుద్ధి కలిగి ప్రవర్తించడం శ్రేయస్కరమని పాకిస్తాన్‌ను హెచ్చరించింది. ఆ పత్రిక ఇలా పేర్కొన్నది : "ఐక్యరాజ్యసమితి 1947లో పాకిస్తాన్‌ను దురాక్రమణ దారుగా పేర్కొని, కాశ్మీర్ నుండి సేనలు ఉపసంహరించాలని ఆదేశించింది. అయితే పాకిస్తాన్ సమితి ఆదేశాలను దేనినీ పాటించలేదు. నేడు పాకిస్తాన్ కాశ్మీర్‌పై భారీ ఎత్తున జరుపుతున్న దురాక్రమణ ప్రపంచ శాంతికే ప్రమాదకారిగా పరిణమించనవడం విస్మరించే హం. దీనివల్ల ఏర్పడే విపరీతఫలితాలను మండి తన నెవరూ రక్షించలేరనే విషయం పాకిస్తాన్ గుర్తించడం అవసరం."

కాశ్మీర్‌లో దురాక్రమణ విషయంలో తనకేమీ తెలియదని పాకిస్తాన్ నటిస్తున్న లమాయకత్వాన్ని నేపాలీ దిన పత్రిక 'సమాజ్' ఖండించింది. పాకిస్తాన్‌పై భారత్ జరుపుతున్న ప్రచారం అక్కడ ప్రకటనలను త్రోసివేసినప్పటికీ ఐక్యరాజ్య సమితి పరిశీలకుల నివేదికలు, సమితి ప్రధాన కార్యదర్శి వ్యక్తి పరచిన ఆందోళన వల్ల పాకిస్తాన్ ప్రకటనలు సందేహాస్పదంగా ఉన్నాయని ఆ పత్రిక వివరించింది.

"మన పొరుగు దేశాలు, చివరకు ఐక్యరాజ్యసమితి సైనిక పరిశీలకులు సైతం పాకిస్తాన్ చిత్తశుద్ధిని శంకిస్తున్నాయనడానికి తార్కాణాలు ఉన్నాయి." అని ఆ పత్రిక పేర్కొన్నది.

కచ్ బాడన వివాదం గురించి భారత్ ప్రతిపాదించిన విదేశాంగ మంత్రుల సమావేశం, హఠాత్తుగా దానిని రద్దు చేయడం గురించి ప్రస్తావించి ఆ పత్రిక ఇలా పేర్కొన్నది." భారత్ పాకిస్తాన్ మధ్య వివాదాలు సంప్రతింపులు ద్వారా పరిష్కరించుకోవాలనే భారతదేశం, పరిస్థితి ఇంతగా విషమించియుండనట్లయితే శాంతి సంభాషణలను రద్దు చేసి ఉండేదికాదు. దీనిని భారత్ రాజకీయ ఎత్తుగా ఎవరైనా పేర్కొనవచ్చు. భారత్ దేశంలోని ముస్లిం ప్రతిపత్తి, వారు అధిష్ఠించిన ఉన్నత పదవులు మనం పరిశీలించినట్లయితే భారత దేశంలో హిందువులకు, ముస్లింలకు మధ్య వ్యత్యాసం లేదని మనకు తెలుస్తుంది. పాకిస్తాన్‌లో హిందువులు ఎవ్వరూ ఉన్నత పదవులలో లేక పోవడం మనం చూస్తున్నాం. మహమ్మదీయ మతానికి ప్రమాదం ఏర్పడిందని పాకిస్తాన్ నినాదాలు చేసేటప్పుడు రెండు ప్రశ్నలు ఉత్పన్న మవుతాయి. పాకిస్తాన్ అంటే ఏమిటి? పాకిస్తాన్ భారత్ నుంచి ఏమి కోరుతున్నది? అనేవే ఆ రెండు ప్రశ్నలు" అని ఆ పత్రిక పేర్కొన్నది.

ఆణ్వస్త్రాలకోసం ప్రస్తుతం యత్నించం

ఇదే ప్రభుత్వ విధానమని ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : ప్రస్తుతం అణ్వస్త్రాలకోసం యత్నించడం ప్రభుత్వం విధానం కాదని ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో ప్రకటించారు.

రాజస్థాన్‌లో అణురియాక్టర్ స్థాపన కోసం కెనడాతో మంతనాలు జరుపుతున్న భారత్ ప్రభుత్వం ఈ రియాక్టర్ నుంచి వచ్చే ఉపఉత్పత్తుల వినియోగంపై షరతులు వుండరాదని పట్టుబడుతుందా? అని శ్రీ సి. డి. పాండే ప్రశ్నించగా, ప్రధాని శాస్త్రి పై విధంగా సమాధానమిచ్చారు. ఈ ఉపఉత్పత్తులను అణుబాంబు తయారీకి మనం ఉపయోగించవచ్చునని శ్రీ పాండే సూచించారు.

ప్రధానమంత్రి మాట్లాడుతూ, అణ్వస్త్రాలకోసం ప్రస్తుతం యత్నించడం మన విధానం కాదన్నారు.

ఉపఉత్పత్తుల వినియోగం విషయం కెనడా ప్రభుత్వంతో సంప్రతిస్తున్నామన్నారు.

తాను గత జూన్‌లో కెనడాలో పర్యటించినప్పుడు రాజస్థాన్‌లో రెండవ అణు రియాక్టర్ నెలకొల్పేందుకు కెనడా చేసే ఆర్థిక సహాయం గురించి సంగ్రహంగా ప్రస్తావించ బడినదని శ్రీ శాస్త్రి చెప్పారు. అయితే ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు స్వాలంగా చర్చలు జరగలేదని, సంప్రతింపులు అంతిమ దశ చేరలేదని ప్రధాన మంత్రి వివరించారు.

తారాపూర్, రాజస్థాన్, మద్రాసులలో అణువిద్యుత్కేంద్రాలు నెలకొల్ప బడ గలవని శ్రీ శాస్త్రి తెల్పారు. తారాపూర్ కేంద్రం పని చురుకుగా సాగుతున్నది. 1967 అక్టోబర్ ఆ కేంద్రం ప్రారంభం కాగలదని అన్నారు. రాజస్థాన్ కేంద్రం 1969 లోనూ మద్రాసు కేంద్రం వాల్గవ ప్రణాళికాంతానికి ప్రారంభం కాగలదని ప్రధాన మంత్రి వివరించారు.

శ్రీ శాస్త్రి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ అణు విద్యుత్ కేంద్రాలలో ఉత్పత్తి అయిన విద్యుచ్ఛక్తి, థర్మల్ స్టేషన్‌లలో ఉత్పత్తి అయిన దానితో పోలి ఉంటుందని అన్నారు. అణువిద్యుత్ కేంద్రాల నిర్మాణ వ్యయం తగ్గ గలదని కూడా ఆయన తెల్పారు.

వియత్నాంపై మంతనాలకు అవకాశాలు పెరుగుదల

—శ్రీ జార్జిబుండీ అభిప్రాయం

వాషింగ్టన్, ఆగస్టు 24 :

వియత్నాంలో అమెరికా, దక్షిణ వియత్నాం సైనిక దళాలు ఇటీవల సాధించిన విజయాలవల్ల, శాంతి చర్చలకు అవకాశాలు మరింతగా పెరిగినవని అధ్యక్షుడు జాన్సన్ ప్రత్యేక సలహాదారు అయిన శ్రీ జార్జి బుండీ గత రాత్రి పేర్కొన్నారు.

వియత్నాంలో అమెరికా సాధించిన సంబంధించిన హెలికాప్టర్ కార్యక్రమంలో శ్రీ బుండీ మాట్లాడుతూ, ఏ సమయంలో నైనా చర్చలను జరపడానికి అమెరికా సిద్ధపడినదని చెప్పారు.

గరవారంలో చూలైవద్ద విట్‌కాంగ్ దళాలపై అమెరికన్ సైనికుల విజయాన్ని, ఉత్తరవియత్నాం స్థావరాలపై విజయవంతంగా బాంబులు వేయడాన్ని దృష్టిలో పెట్టుకొని శ్రీ బుండీ ప్రసంగించారు.

సమర్థవంతంగా మంతనాలు జరిగే సమయం చేరువకావడానికి ఈ సైనిక విజయాలు తోడ్పడగలవని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

అదే హెలికాప్టర్ కార్యక్రమంలో పాల్గొన్న అమెరికా విదేశాంగశాఖామంత్రి శ్రీ డీన్‌రస్క్ వియత్నాం పోరాటం పెద్ద యుద్ధంగా పరిణమించజాలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

చైనా మమ్యూనిస్టులు జోక్యంగా వియత్నాంలో జోక్యం చేసుకోవలసిరాదని తాము భావించడం లేదని ఆయన అన్నారు.

వాషింగ్టన్‌లో ప్రస్తుతం నెలకొనివున్న ఆశాపూరితమైన వాతావరణాన్ని గురించి హెలికాప్టర్ విశేషాలు శ్రీ రస్క్‌ను ప్రశ్నించగా, జాన్సన్ ప్రభుత్వం ప్రగాఢమైన ఆశాభావంతో వున్నదని ఆయన నిర్దుష్టంగా చెప్పలేదు. అయితే దక్షిణ వియత్నాం నుంచి అమెరికా గెంటబడడంలేదని అధ్యక్షుడు జాన్సన్ స్పష్టం చేసినందువల్ల ప్రస్తుత పరిస్థితిలో "చలా హార్పు" ఏర్పడదని ఆయన అన్నారు.

ఉత్తర వియత్నాం రాజధాని హనోయి నుంచి నేరుగా విదేశీయులు వియత్నాంలో జోక్యం చేసుకొంటున్నందువల్ల అమెరికా సేనలు అక్కడ వుండవలసి వచ్చిందని ఆయన చెప్పారు. వియత్నాంసమస్యపై శాంతిసంధానాలు జరుగడానికి ముందు దక్షిణవియత్నాం రాజధాని సైగాన్‌లో ప్రవేశించిన ఉత్తర వియత్నామీయుల ఉపద్రవాలు జరగాలని ఆయన తెలిపారు.

ఉత్పత్తిలో 15 శాతం ఎగుమతి

ఇంజనీరింగ్ పరిశ్రమలకు మంత్రి శ్రీ షా సూచన

కలకత్తా, ఆగస్టు 24: ఎగుమతులు పెంపుదలకు మనం చేసేతీవ్ర కృషి విజయవంతం కావడానికి వీలుగా ప్రయివేట్, ప్రభుత్వ రంగాలలోని ఇంజనీరింగ్ పరిశ్రమలవారు తమ సాలుసరి ఉత్పత్తిలో నూటికి 15 వంతులను ఎగుమతి చేయాలని కేంద్ర వాణిజ్య శాఖామంత్రి శ్రీ మనుభాయ్‌షా విజ్ఞప్తి చేశారు.

భారత్ ఇంజనీరింగ్ ఉత్పత్తుల ఎగుమతికి సంబంధించిన డైరెక్టరీ కొత్త సంచికను శ్రీ షా ఆవిష్కరిస్తూ ఈ విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఇంజనీరింగ్ విభాగాలు తమ వార్షిక ఉత్పత్తిలో నూటికి 25 వంతులను ఎగుమతి చేయగల స్థితికి వచ్చినట్లయితే భారత్ సౌభాగ్యవంతమైన దేశం గాగలదని ఆయన అన్నారు.

గత శతాబ్దకాలంలో పారిశ్రామికోత్పత్తి గణనీయంగా పెరిగినదని, ప్రస్తుత ఇంజనీరింగ్ వస్తువులు 600 కోట్ల రూపాయల మేరకు ఉత్పత్తి అవుతున్నాయని ఆయన అన్నారు.

నాల్గవ ప్రణాళికాంతానికి ఇంజనీరింగ్ వస్తువుల ఉత్పత్తి లక్ష్యం సాలుకు 50 కోట్ల రూపాయలుగా వుంటుందని ఆయన అన్నారు.

నాల్గవ ప్రణాళిక లక్ష్యం

(1 వ పేజీ తరువాయి)

చిన ఉత్పత్తికి తీసిపోదని ఆయన వివరించారు.

"అయితే 1961—62 తరువాత రెండు మూడు సంవత్సరాలపాటు వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నాయనీ గత సంవత్సరం మునుపు ఎన్నడూ ఎరుగనంత ఉత్పత్తి 8 కోట్ల 85 లక్షల టన్నులు— సాధించి నప్పటికీ చిక్కులు ఎదుర్కోవలసి రావడానికి ఇదే కారణమనీ శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

ప్రణాళికలను విరమించుకోవాలంటూ శ్రీ మసానీ చేసిన సూచనలో అర్థం కనిపించటంలేదని ఆయన అన్నారు. మొదటి మూడు ప్రణాళికల ద్వారా సాధించిన ఫలితాలను పరిశీలించినట్లయితే, మనకు ఎన్ని చిక్కులు లోపాలు ఉన్నప్పటికీ, గొప్ప ఫలితాలనే సాధించామని తెలుతుందని తెల్పారు.

స్వేచ్ఛా వ్యాపారాన్ని అభిమానించినదేకాలు కూడా ఇప్పుడు ప్రణాళికల వైపు మొగ్గు చూపుతున్నారని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ప్రణాళికలవల్ల ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు ఎక్కువై, ఆ మేరకు వ్యక్తిస్వామిక రంగానికి దెబ్బ తగులుతుందన్న భావంతో శ్రీ మసానీ, ఆయన సహచరులు అభిప్రాయపడుతున్నట్లుగా తాము అనుకుంటున్నామనీ, అందుకనే వారు ప్రణాళికను వ్యతిరేకించటమో, లేదా వాటి ప్రమాణం తక్కువగా ఉండాలని కోరటమో జరుగుతోందని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. "అయితే దేశానికి ప్రణాళికలు అనవసరమని నేను అనుకోను. అని వివరించారు.

ఇకముందు ముడీస్ టీ వాడండి!



ముడీస్ టీ

* సంపూర్ణమైన రుచిని కాపాడుట కొరకు, అన్ని రకముల మరియు అన్ని సైజుల ముడీస్ ప్యాకెట్లు మాత్రమే, పైన అట్ట పెట్టె లోపల లోన సంచి లోపల తయారు చేయబడినవి.



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ తాస్నానము మీకు అత్యంత ఆరోగ్యకరమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన నల్బులో వుండ వలసిన అన్ని మంచిగుణములే గాక ఇంకా ఎన్నెన్నో వున్నవని మీరు తెలిసికొందురు.

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది

లండన్‌లో తయారు ఉత్పత్తి

ఆంధ్రపత్రిక

స్వర్ణోత్సవ సంచిక

సంవత్సరాది సంచికల ప్రచురణ తెలుగు సాహిత్యంలో ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికతోనే ప్రారంభ మైంది. 1910 నుంచి ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక వార, దిన, మాసపత్రికలతోపాటు అవిచ్ఛిన్నంగా ప్రచురితమవుతున్నది.

ఆంధ్రపత్రిక విశ్వాసము సంవత్సరాది సంచిక స్వర్ణోత్సవ సంచికగా ఈ వినాయక చవితికి వెలువడనుండడం మీ కందరికీ తెలిసిన విషయమే.

ఈ స్వర్ణోత్సవ సంచిక—

- గడిచిన అర్ధ శతాబ్ది తెలుగు సాహిత్య రీతులకు మచ్చుతునకలవి దగిన డెబ్బయి రచనలతో,
- వివిధ రంగాలలో వాసిగాంచిన పెద్దల డెబ్బయి ఛాయా చిత్రాలతో,
- సుప్రసిద్ధ తెలుగు చిత్రకారులు చిత్రించిన అరు త్రివర్ణ చిత్రాలతో,
- దాదాపు 40 వ్యంగ్య చిత్రాలతో

—సర్వాంగ సుందరంగా ఉంటుంది.

అర్ధ శతాబ్ది తెలుగు జాతి వికాసానికి, తెలుగు సంస్కృతి స్వరూపానికి, తెలుగు సాహిత్య పరిణామానికి ఈ స్వర్ణోత్సవ సంచిక మణిముకురమని పేరుగ చెప్పనక్కర లేదు.

ఒక్కమాటలో, అర్ధశతాబ్ది ఆంధ్ర స్వరూపం స్వర్ణోత్సవ సంచిక.

వెల : 5 రూపాయలు

రిజిష్టర్ పోస్టులో పంపడానికి అదనంగా రు 2-00.

శ్రీ గిరిజా గేయ
5 వ తరగతి
ఇంగ్లీష్ మ్లము నాన్‌డిటెయిల్డ్
హిందీలో మరి అన్ని పుస్తకాలతో
వెల రు. 1·90

రీజిష్టర్డు ఉబ్బసం హిమాలయన్
మూలిక క్షీర పాయసంతో (ఫీర్)
10–9–65 నాడు వుచ్చుకుంటే ఉబ్బసం, దగ్గు, వడిశం, ఊపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా వదలుగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Sidh Baba Seva Ashram P O, Chitrakot, U. P.

/సూపర్ /వక్ర /డీలక్స్
తొందరలేని పయనానికి
TRW
సైకిల్ టయర్లు
తగిన TRW ట్యూబులతో వాడిన ఖర్చును తగ్గించి, చాలా కాలము మన్నును.
ట్రివేంద్రం రబ్బర్ వర్క్స్ లిమిటెడ్
శంకుముఖం, ట్రివేంద్రం-7
(కేరళ ప్రభుత్వ సంస్థ)
SISTA'S TRW 302 TL

ఆంధ్రప్రదేశ్ కు డిస్ట్రిబ్యూటర్లు:
మె. మర్కంటైల్, డిస్ట్రిబ్యూటర్స్, తెనాలి
బ్రాంచి. 65/ 9 B రిజిస్ట్రేషన్ రోడ్డు
పికింటరాబాద్. (ఎ. పి.)

కాపాడబడిన
పలాలు
కూరగాయలు

మేము మీ కొరకు
తయారుచేస్తాము

అద్భుతమయిన ఎండ్లి రసాలు. పాకము పట్టిన ఎండ్లి రసాలు. మీ తాయి తినునులు. పెత్తిని ఎచార్లు, రసాలు, ఊరగాయలు, పట్నీలు, వ్యంజనాలు, డబ్బాలలో భద్రపరచబడిన పలాలు, కూరగాయలు చాల నామమాత్రమయిన ధరలకు లభిస్తాయి.

ఒకరోజు వీలుచేసుకొని మీ ఇష్టమయిన పండ్లు, కూరగాయలు తీసుకరండి.

గృహిణులకు, పలాలు, కూరగాయలు కాపాడే విషయంలో ఉచితంగా స్వల్ప కాల శిక్షణ ఇవ్వబడుతుంది.

వివరాలకొరకు 88202 నెంబరుకు టెలిఫోనయినా చేయండి లేదా

సందర్శించండి
కమ్యూనిటి
క్యానింగ్ అండ్
ప్రిజర్వేషన్
సెంటర్,
8, రామచంద్ర అయ్యర్ స్ట్రీట్
టి నగర్ మద్రాసు 17
DA-65/227



కాశ్మీర్‌లో ప్రవేశించి పాక్ విద్రోహులు భారత సైన్యాల ఎదుట నిలువలేక, దొంగచాటుగా గ్రామాలపైబడి ధ్వంసం చేస్తున్నారు
విద్రోహులు తగులబెట్టిన బాదముల గ్రామంలో ఒక భాగం

బియన్ హోవాపై గెరిల్లాల దాడి

సైగాన్, ఆగస్టు 24 : సైగాన్‌కు 12 మైళ్ళ దూరంలోవున్న బియన్‌హోవా విమాన స్థావరంపై వియట్‌కాంగ్ గెరిల్లాలు గతరాత్రి మోర్టార్లతో కాల్పులు జరిపారని అమెరికన్ సైనిక ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు. 15 నిముషాలపాటు జరిగిన ఈ కాల్పుల వల్ల కొందరు ప్రాణనష్టం, జరిగిందని, భవనాలకు, విమానాలకు కూడా స్వల్పంగా నష్టం సంభవించినదని ఆయన చెప్పారు. గతవిడాది నవంబర్ తర్వాత బియన్ హోవాస్థావరంపై గెరిల్లాలు దాడిజరపడం ఇదే మొదటిసారి.

అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌కు చెందిన సైనికులు ఈ స్థావరాన్ని కాపాడుతున్నారు.

ఉత్తర వియత్నాం జల విద్యుత్ కేంద్రంధ్వంసం

అమెరికన్ జెట్ బాంబ ల దాడి ఫలితం

సైగాన్, ఆగస్టు 23 : అమెరికన్ జెట్ బాంబర్లు, నేడొక ఉత్తర వియత్నాం జల విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రంపై బాంబులు వేసి జెనరేటర్లను ధ్వంసం చేసినట్లు ఒక అమెరికన్ సైనిక ప్రతినిధి చెప్పారు.

గత మూడురోజులలోను యీ కేంద్రానికి చెందిన ఆనకట్టమీద నాలుగుసార్లు బాంబులు వేశారు. దీనివల్ల బాగా ఆ కేంద్రం ధ్వంసమయినట్లు ఆ ప్రతినిధి ప్రకటించారు.

ఈ జలవిద్యుత్ కేంద్రం "థా" నది మీద హనోయ్‌కి నైరుతిగా 80 మైళ్ల దూరంలో వున్నది.

46 టన్నుల, 300 పౌన్లు బరువు బాంబులను వర్షించి, అనేక అంతస్తులుగల లూపెద్ద 'పవర్‌హౌస్‌ను' అమెరికన్‌లు నాశనం చేశారు. ఈ కేంద్రంనుంచే 53 మైళ్ల దూరంలోగల 'లేవు' "లాన్ హౌవా"కి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది అనితెలుస్తోంది. అమెరికన్ విమానాలన్ని తిరిగి సురక్షితంగా రాగలిగాయి.

మెకాంగ్ నదీడెల్టాప్రాంతంలో నేడు అమెరికన్ విమానాలు, దక్షిణ వియత్నాం విమానాలు గెరిల్లాలమీద తీవ్రమైన దాడులు చేశాయి. ఇక్కడి సరిహద్దులపై దెబ్బ తీయడానికి వీరు పూనుకున్నారు. ఈ దాడి ఫలితంగా చాలామంది వియత్‌కాంగ్‌లు వధించబడినట్లు అమెరికన్ ప్రతినిధి ప్రకటించారు.

అమెరికన్ జెట్‌ల తీవ్రమైన దాడులకు వియత్‌కాంగ్‌ల స్థావరాలు, వారి సరఫరా కేంద్రాలు, వారి విశ్రాంతి స్థానాలు, పడవలు, 60 భవనాలు బాగా దెబ్బతిన్నాయి. మరో 70 భవనాలు బాగా ధ్వంసం అయ్యాయి. అని అమెరికన్ ప్రకటన తెలుపుతోంది.

త్వరలోనే దక్షిణ వియత్నాం ప్రధాన మంత్రి ఎన్‌గుయెన్ కావోకి, మలేసియా, దక్షిణకొరియాలలో పర్యటనచేసి, కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులను తయారు చేసే ప్రచారం చేస్తారని సైగాన్‌వర్గాలు ప్రకటించాయి.

—:o:—

గుడివాడ పురపాలక సంఘ ఎన్నికలు

కార్యక్రమం వివరాలు

గుడివాడ, ఆగస్టు 24: గుడివాడ పురపాలక సంఘ ప్రత్యేకాధికారి శ్రీ ఎన్. రంగారావు నేడు పురపాలక సంఘ ఎన్నికల కార్యక్రమాన్ని ప్రకటించారు.

అభ్యర్థి పత్రాల దాఖలు సెప్టెంబరు 4, 6, 7, తేదీలు, పరిశీలన 8, ఉపసంహరణ 10, అప్పీళ్లు లేని పక్షంలో అభ్యర్థుల జాబితా ప్రకటన— 11, అప్పీళ్లున్న పక్షంలో జాబితా ప్రకటన —15, పోలింగ్ — 28, వోట్ల లెక్కింపు— 29.

మొత్తం వార్డులు 24: రెండు రిజర్వుడు రెండు మహిళలస్థానాలు కలిసిమొత్తం కౌన్సిలర్ల సంఖ్య 28. (స్వ. వి.)

విద్యుచ్ఛక్తి కార్మికుల విజ్ఞప్తి

(4 వ పేజీయి తరువా)

క్రమాల వ్యయం దృష్ట్యానూ ఇది సాధ్యం కాదు. అయితే రాష్ట్రీయం చేయబడిన సర్క్‌చార్జ్‌డ్ కార్మికులుగానీ, తాత్కాలిక కార్మికులుగానీ దీర్ఘకాలం పనిచేసిన వారి ఉద్యోగాలకు ఒక విధమైన హామీ కలిగించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందువల్ల 5 సంవత్సరాలకు పైబడి పనిచేసినవారి ఉద్యోగాలు శాశ్వతం చేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ చర్య అదనపు పదుపాయం కల్పించటం వల్ల ప్రభుత్వానికి దాదాపు రు 10 లక్షలుదాకా ఖర్చు అవుతుంది."

"రాష్ట్రంలో విద్యుచ్ఛక్తికి కొరత ఇది ఇదివరకే ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితిలో అత్యవసర శాఖలలో వారు సమ్మె చేస్తే మన ప్రధాని శ్రీ శాస్త్రి అన్నట్లు దేశ శ్రేయస్సుకు భంగం వాటిల్లటమేకాక శత్రువులకు పరోక్షంగా సహాయం చేసిన వారమవుతాము" అని ప్రభుత్వ ప్రకటన హెచ్చరించింది.

ఏ శాఖలోనే ఉక్కు కర్మాగారం

ఉక్కు, గనుల శాఖ సిఫార్సు: 15 రోజుల్లో మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 24. ఐదవ ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్టణంలో నెలకొల్పాలని మంత్రివర్గానికి ఉక్కు, గనులశాఖ సమర్పించిన నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. హోస్పేటలో ఒక దుక్కుఇనుము ఫ్యాక్టరీని, సేలంలో మిశ్రమ ఉక్కు కర్మాగారాన్ని స్థాపించాలనికూడ ఈ నివేదికలో పేర్కొన్నటు తెలుస్తోంది.

ఈ మూడు ప్రాజెక్టులను నాలుగవ ప్రణాళికా కాలంలో ఏర్పాటు చేయగల అవకాశాలను గురించి మంత్రివర్గం ఒక పక్షం రోజులలో నిర్ణయం తీసికొంటుంది.

చతుర్థ ప్రణాళిక పెట్టుబడిని రు. 22,500 కోట్లనుంచి రు. 21,500 కోట్లకు తగ్గించడంవల్ల ఈ ప్రణాళికలో ఉక్కుశాఖకు కేటాయింపులో రు. 100 కోట్లు తగ్గించినట్లు ఉక్కుశాఖకు ప్రణాళికా సంఘం తెలియజేసినట్లు తెలుస్తోంది ఈ ఉక్కుకేటాయింపు తగ్గింపువల్ల ఉక్కు కర్మాగారాలకు సంబంధించి, అత్యున్నత స్థాయిలో నిర్ణయం శీఘ్రంగా జరగవలసి వచ్చింది.

ఐదవ ఉక్కుఫ్యాక్టరీని విశాఖపట్టణంలో నెలకొల్పాలని ఉక్కు, గనులశాఖ చేసిన సిఫార్సుకు బ్రిటిష్, అమెరికన్ నిపుణుల బృందం నివేదికయే ఆధారం. నిపుణులబృందం చేసిన సిఫార్సును మంత్రివర్గ సంఘంకూడ అమోదించినట్లు తెలుస్తోంది.

ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకు హోస్పేట కూడా మంచిస్థలమే అని నిపుణులబృందం సూచించినందువల్ల, ఆరవ ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకు అనుబంధంగా అక్కడ రెండు యంత్రపు కొలుములను చతుర్థప్రణాళిక ఆఖరునాటికి ఏర్పాటుచేయాలని ఉక్కుశాఖ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చర్య ఐదవ ఉక్కు ఫ్యాక్టరీ రాకపోవడంపై అందోళన చెందే మైసూరు ప్రభుత్వానికి ఉపశమనం కలుగచేయగలదని భావించబడుతోంది.

ప్రారంభంలో ఒకటిన్నర లక్షల నుంచి రెండు లక్షల టన్నులవరకు ఉత్పాదకశక్తిగల నిశ్రమ ఉక్కు ఫ్యాక్టరీని సేలంలో నిర్మించాలని కూడాఉక్కుమంత్రిత్వశాఖ భావిస్తోంది.

ఈ ప్రాజెక్టులో సహకరించే జపాన్ బృందం మిశ్రమఉక్కు ఫ్యాక్టరీవున్న దుర్గాపూర్ వెళ్లగలదని తెలుస్తోంది. వీరు రాంచీ కూడా వెడతారనీ, అక్కడినుంచి కొన్ని యంత్రాలను సంపాదించవచ్చునని వీరు ఆశిస్తున్నారనీ కూడా తెలుస్తోంది.

ఖండసారి పంచదార తయారు చేయ టానికి యంత్ర పరికరములు

* ప్రెషర్లు
పన్చి రసం టాంకులు *
* సల్ఫిటేషన్ టాంకులు
క్రి. లైజర్లు వగైరా *
ఖండసారి పంచదారతయారుకు శీఘ్రమైన యంత్ర పరికరములు సిద్ధంగా నున్నవి.

నేడే మీ ఆర్డరు మాకు యివ్వండి
కోరమాండల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
(ఉక్కు ఫేబ్రికేషనులు ఖ్యాతిమైన కొలతలుక్కుతయారుచేయువారు)
అంబత్తూరు ఇండస్ట్రియల్ ఎస్టేటు, మద్రాసు-58.

లఘు పరిశ్రమలకు అడ్వాన్సులు ఇచ్చునపుడు
దీనికంటే



మాకు దీనియందే ఎక్కువ శ్రద్ధ వుండును:

అడ్వాన్సు నిమిత్తం 'స్థిరమైన' హామీలోటు వున్నయెడల మీరు చింతించనక్కర్లేదు. మీ గౌరవం, సరియైన కార్యాచరణ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తగినంత హామీ కాగలదు.
మేము ఇచ్చునవి: ముడి పదార్థములు, తయారైన సరుకు, తయారగు చున్న-నిలవ-సరుకు మరియు యంత్రముల హామీ మీద అడ్వాన్సులు.
అప్పు తీసు కొను వారు ముడి సరకులను నిరత్యంతరంగా వాడు కొనే పద్ధతి క్రింద ఫేక్టరీ టైపు అడ్వాన్సులు. మధ్యమ గడువు అప్పులు 10 సంవత్సరముల వరకు పొందవచ్చును. దీర్ఘ సంవత్సరముల వరకు.
అదనపు సదుపాయం! నేషనల్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో మీరు రిజిస్టర్ చేసుకొనియుండి, ప్రభుత్వ కాంట్రాక్టును కలిగియున్నయెడల, ముడి పదార్థముల కొనుబడి నుండి బిల్స్‌లో డిస్కౌంటింగ్ వరకు మేము మీకు ప్రత్యేక అప్పు సదుపాయములనిత్తుము.

స్టేట్ బ్యాంక్—సేవ నిమిత్తం

LPE-Alyar. S.33 P

* * క్రీడారంగం * *

మెరేకా ఫుట్‌బాల్ పోటీలు

దక్షిణ కొరియాపై భారత్ పరాజయం

కౌలాలంపూర్, ఆగస్టు 24: మెర్దేకా ఫుట్ బాల్ పోటీలలో 'ఎ' గ్రూప్‌లో దక్షిణ కొరియా జట్టు నిన్న భారత్ జట్టును ఒకే ఒక గోలుతో ఓడించింది

దీనితో మెర్దేకా పోటీలపై భారత్ పెట్టుకొన్న ఆశలన్నీ అడుగంటిపోయాయి.

కొరియా ఆటగాండ్రు మొదటినుంచీ ఎంతో చక్కగా ఆడారు. సెంటర్‌ఫార్వర్డ్ ఆటగాడు కిమ్‌సామ్‌రన్ మొదట్లోనే గోలు చేసేవాడుకాని అతడు తన్నిన బంతిని భారత్ జట్టు వాయకుడు బర్నాయల్‌సింగ్ అడ్డుకొన్నాడు. భారత్‌కు క్రమేపీ ఆటలో ఆధిక్యత లభించినా గోలుచేయలేకపోయింది. ఆట ప్రారంభమైన 33 వ నిముషంలో కొరియా ఆటగాడు కిమ్‌సామ్‌రన్ నేర్పుగా గోలుచేశాడు.

భారత్‌కు ఒక్కగోలు కూడా కాలేదు.

మరొక పోటీలో హాంగ్‌కాంగ్‌జట్టు మలేసియాను 3—1 గోలులో ఓడించింది.

నేడు గ్రూపు 'బి'లో ఫార్మోజా, బర్మాల మధ్య, జపాన్, థాయ్‌లెండ్‌ల మధ్య పోటీ వుంటుంది.

ఇప్పటికి వివిధ జట్ల బలాబలాలు దిగువ విధంగా వున్నాయి : (1—ఆడిన ఆటల సంఖ్య; 2—గెలిచిన ఆటలు, 3—డ్రా అయిన ఆటలు, 4—పోయిన ఆటలు, 5—పాయింట్లు).

	1	2	3	4	5
గ్రూపు 'ఎ'					
దక్షిణ కొరియా	3	2	1	0	5
వియత్నాం	3	1	2	0	4
భారత్	3	1	1	1	3
హాంగ్‌కాంగ్	3	1	1	1	2
మలేసియా	4	0	1	3	1
గ్రూపు 'బి'					
ఫార్మోజా	2	2	0	0	4
జపాన్	2	1	0	1	2
బర్మా	2	0	1	1	1
థాయ్‌లెండ్	2	0	1	1	1

బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో రోయల్ గెలుపు

బొంబాయి, ఆగస్టు 24 : క్రికెట్ క్లబ్ ఇండియా వారు నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ పోటీలో పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో జాతీయ చాంపియన్ నారెష్ రోయల్ నిన్న హైదరాబాద్‌కు చెందిన మోహన్ హాస్పేస్‌ను 15—[illegible] తేడాతో ఓడించాడు.

భారత్‌లో బ్రిటిష్ విద్యార్థుల క్రికెట్ జట్టు కార్యక్రమం

[illegible] బ్రిటిష్ పాఠశాల క్రికెట్‌జట్టు పర్యటన కార్యక్రమం ఈ [illegible]

క్రింది విధంగా వున్నది :

డిసెంబర్ 4, 5 తేదీలలో పశ్చిమ మండలం జట్టుతో అహ్మదాబాద్‌లోను, 7, 8 తేదీలలో మహారాష్ట్ర X జట్టుతో పూనాలోను, 11, 12 తేదీలలో అఖిల భారత పాఠశాల విద్యార్థుల XI జట్టుతో బొంబాయిలోను, 15, 16 తేదీలలో కేంద్ర మండలం జట్టుతో జైపూర్‌లోను బ్రిటిష్ జట్టు ఆడుతుంది.

డిసెంబర్ 18, 19, 20 తేదీలలో అఖిల భారత పాఠశాల విద్యార్థుల XI జట్టుతో ఢిల్లీలోను, 24, 25, 26 తేదీలలో కాన్పూర్‌లోను, 29, 30 తేదీలలో తూర్పు మండలం జట్టుతో గౌహతిలోను, 1966 జనవరి 1, 2, 3 తేదీలలో పాఠశాల XI తో కలకత్తాలోను, జనవరి 5, 6 తేదీలలో హైదరాబాద్ XI తో హైదరాబాద్‌లోను, 8, 9, 10 తేదీలలో పాఠశాల XI తో మద్రాసులోను, 15, 16 తేదీలలో దక్షిణ మండలంజట్టుతో బెంగుళూరులోను కూడా బ్రిటిష్‌జట్టు పోటీపడుతుంది.

జపాన్‌పై విజయం : భారత్ ఆశాభావం

అక్టోబర్ 1, 2, 3 తేదీలలో టోక్యోలో జరిగే డేవిస్‌కప్ టెన్నిస్ తూర్పుమండలం ఫైనల్స్‌లో జపాన్‌ను లేదా ఫిలిప్పీన్స్‌ను ఓడించగలమని భారత్‌జట్టు ఆశిస్తోంది. ఆ పోటీలో భారత్‌కు గెలిచినట్లయితే అంతర్‌మండలం ఫైనల్స్‌లో స్పెయిన్‌తో ఆడవలసివుంటుంది.

హైదరాబాద్‌లో జవహర్ స్మారక ఆటల పోటీలు

హైదరాబాద్, ఆగస్టు 24 : జవహర్ స్మారక ఆటల పోటీలు ఈనెల 31 వ తేదీన ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రౌండ్స్‌లో ప్రారంభమయి. జోగిందర్‌సింగ్, బల్‌బీర్‌సింగ్, బల్లాక్‌సింగ్, దయాల్‌సింగ్, గుర్నామ్‌సింగ్, సుబ్బయ్య మొదలైన జాతీయ ఆటగాండ్రు ఈ పోటీలో పాల్గొంటున్నారని అథెలెటిక్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు తెలియజేస్తున్నారు.

జనాభా పెరుగుదల

[illegible] 2 : ప్రపంచ జనాభా వారానికి [illegible]00 పెరుగుతున్నదని, 2000 [illegible] నాటికి, లేదా అంతకు ముందే జనాభా సంఖ్య రెట్టింపుకాగలదని శ్రీ [illegible] కుటుంబ నియంత్రణ సమావేశాలలో చెప్పారు.

ఇంట్లో సర్ఫ్‌తో ఉతుక్కోండి. ఆ తేడా గమనించండి! అమిత తెల్లగాను, అతి శుభ్రంగాను, అతి సులభంగాను ఉతుక్కోవచ్చు! ఇదంతా సర్ఫ్‌యొక్క ఉతికే అధిక శక్తివల్లనే. మీ బట్టలన్నిటినీ ఉతుకుటకు సర్ఫ్ వాడండి...పిల్లల బట్టలు, షర్టులు, చీరలు, ప్రతిదీ.

సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకును

SU 44-145 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

Printed and published for Nageswara Rao Estate Private Ltd. by Radh[illegible] at the Press Gandhi Nagar, Vijayawada. Edited by Sambhu Prasad Phone [illegible] Vijayawada 6[illegible]